మరో వాణిజ్య ప్రయోగానికి

ఇస్రో సిద్ధం

- ఈనెల 24న బ్లూబర్డ్ ఉపగ్రహ ప్రయోగం

బ్లూబర్డ్ శాటిలైట్, అనుసంధానం చేస్తున్న దృశ్యం

సూళ్లూరుపేట, డిసెంబర్ 18 ప్రభాతవార్త ఇస్రో మరో వాణిజ్య ప్రయోగానికి సిద్ధమవుతోంది. అమెరికాకు చెందిన 6,500 కిలోల బరువైన కమ్యూనికేషన్ ఉపగ్రహం బ్లూబర్డ్‌ను ఈ నెల 24వ తేదీన ప్రయోగించేందుకు సన్నాహాలు చేస్తోంది. ఇస్రో రూపొందించి బాహుబలిగా పేరొందిన ఎల్‌విఎం3 ఎం6 రాకెట్ ద్వారా సతీష్‌ధవన్ స్పేస్ సెంటర్ శ్రీహరికోటలోని రెండవ రాకెట్ ప్రయోగ వేదిక నుంచి నింగిలోకి పంపేందుకు అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయి. 24న ఉదయం 8 గంటల 10 నిమిషాలకు ఈ రాకెట్ ప్రయోగం జరగనుంది. ఇందుకు శ్రీహరికోటలోని రెండవ వెహికల్ బిల్డింగ్ (వ్యాబ్)లో రాకెట్ అనుసంధాన పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఉపగ్రహం చుట్టూ హీట్ షీల్డ్ అమర్చే ప్రక్రియ చేపట్టారు. అలాగే ఇంధనం నింపే కార్యక్రమాన్ని పూర్తి చేశారు. కేవలం రెండు టన్నులు బరువైన ఉపగ్రహాలను మాత్రమే ఇస్రో రోదశీలోకి గతంలో పంపే సామర్థ్యం కలిగి ఉండేది. భారీ ప్రయోగాలను చేయదలిస్తే రష్యా, ఫ్రెంచిగయానా దేశాలపై ఆధారపడి అక్కడి ప్రయోగ వేదికల నుంచి ప్రయోగాలు చేసేవారు. కాగా, ఆ పరిస్థితిని అధిగమించి నాలుగు టన్నులు బరువైన ఉపగ్రహాలను సైతం అవలీలగా రోదశిలోకి ప్రవేశపెట్టగలిగే ఎల్‌విఎం3 రాకెట్‌ను ఇస్రో రూపొందించింది. దీని ద్వారా ప్రస్తుతం 6.5 టన్నుల అమెరికాకు చెందిన బ్లూబర్డ్ ఉపగ్రహాన్ని ప్రయోగించనున్నారు. భారత్, అమెరికా సంయుక్త సహకారంతో ప్రయోగించనున్న బ్లూబర్డ్ ఉపగ్రహం గతంలో నింగిలోకి పంపిన బ్లూబర్డ్ ఉపగ్రహాల కన్నా పదిరెట్ల సామర్థ్యంతో పనిచేస్తుంది. ఆ ఉపగ్రహాల కన్నా మూడున్నర రెట్ల పెద్దది. అమెరికాలోని టెక్సాస్‌కు చెందిన ఎఎస్‌పి స్పేస్ మొబైల్ సంస్థ ఈ ఉపగ్రహాన్ని రూపొందించింది. ఇస్రో వాణిజ్య విభాగ సంస్థ అయిన న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్ ఈ ప్రయోగాన్ని పర్యవేక్షిస్తుంది. గతంలో అమెరికా, భారత్ సంయుక్తంగా రూపొందించిన నిసార్ ఉపగ్రహాన్ని ఇస్రో విజయవంతంగా ప్రయోగించి ఉంది. ప్రస్తుతం నింగిలోకి పంపనున్న బ్లూబర్డ్ ఉపగ్రహం ద్వారా ప్రపంచ వ్యాప్తంగా మొబైల్ బ్రాండ్ సేవలు అత్యంత నాణ్యతగా అందించేందుకు దోహదపడుతుంది. హైబ్రాండ్ విత్ నెట్‌వర్క్ కలిగి ఉంటుంది. భూమిపై నుంచి పనిచేస్తున్న మొబైల్ నెట్‌వర్క్ సేవలకు లైసెన్స్ స్పెక్ట్రా ద్వారా అనుసంధానం చేసే ఈ ఉపగ్రహం సేవలను విస్తరిస్తుంది. ఈ ఉపగ్రహం సక్సెస్ అయితే వాణిజ్య ప్రయోగాల్లో ఇస్రో మరో మైలురాయిని అధిగమించినట్లవుతుంది.

శాంతిభద్రతల్లో మరింత కఠినంగా వ్యవహరించండి

-జిల్లా ఎస్పీలకు సిఎం దిశానిర్దేశం

తిరుపతి, డిసెంబర్ 18ప్రభాతవార్త: తిరుపతివంటి యాత్రాస్థలం, పుణ్యక్షేత్రంలో శాంతిభద్రతల పరిరక్షణలో మరింత కఠినంగా వ్యవహరించాలని, ప్రజల భద్రతకు గట్టిగా చర్యలు తీసుకోవాలని సిఎం చంద్రబాబునాయుడు దిశానిర్దేశం చేశారు. రెండురోజుల అమరావతిలో జరిగిన సమావేశంలో తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ సలిజామల వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు పాల్గొన్నారు. రోడ్డుప్రమాదాల నివారణకు జిల్లాలో తీసుకుంటున్న చర్యలను, అవగాహన కార్యక్రమాలను సిఎం చంద్రబాబు అభినందించారు.

వైసిపిని ఢీకొనే దమ్మున్న నేతలెవరు!?

-తిరుపతి కూటమి నేతల్లో గుసగుసలు

ప్రభాతవార్త-తిరుపతి:
"కీడెంచి మేలు ఎంచమన్నారు పెద్దలు"ఇప్పుడు తిరుపతి నియోజకవర్గంలో టిడిపి కూటమి నేతల్లో ఇదే నానుడి ప్రస్పుటమవుతోంది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ తిరుపతి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి,పలు కార్యక్రమాలపై వైసిపి నేతలు ఎక్కుపెడుతున్న విమర్శలు, వైఫల్యాలను ధీటుగా ఎదుర్కొనే టిడిపి నేతలు లేకపోవడం మరీ విచిత్రం. వైసిపికి సై అంటే సై అన్నట్లు ఘాటుగా కౌంటర్లు ఇచ్చే తెలుగుతమ్ముళ్ళు లేరంటే అతిశయోక్తికాదు. ఇప్పటికే టిటిడిపై వైసిపి జిల్లా అధ్యక్షుడు ,మాజీ టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డితోబాటు ఆ పార్టీ నాయకులు పలు రకాలుగా ఘాటుగా ఆరోపణలు, విమర్శలు గుప్పిస్తున్నారు. ప్రతి అంశాన్ని ప్రజావ్యతిరేక కోణంలో చూపుతున్నా ఇదీ తిరుపతి జనంలోకి బలంగా వెళుతోంది. దీన్ని అడ్డుకుని గట్టిగా కౌంటర్ ఇవ్వాల్సిన టిడిపి నేతలు లేకపోవడం ఆ పార్టీని ఇరకాటంలో పడేస్తుందనే వ్యాఖ్యలు జనంలో వినిపిస్తున్నాయి. తిరుపతి నియోజకవర్గం తొలినుండి తెలుగుదేశంపార్టీకి బలమైన స్థానంగా ఉంది. ఇక్కడ బలిజ సామాజిక వర్గంతోబాటు రెడ్డి,యాదవ,కమ్మ వర్గాలకు చెందిన జనం టిడిపితోనే ఉండటం మరో విశేషం. పదుల సంఖ్యలో సీనియర్లు ఉన్నా సమర్ధవంతమైన నాయకత్వం లేదనేది ఆ పార్టీ అధిష్టానం కూడా గుర్తించింది. ఇదే విషయంగా పలుమార్లు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, ద్వితీయ శ్రేణి నాయకులు సిఎం చంద్రబాబుకు, యువనేత,రాష్ట్రమంత్రి నారా లోకేశ్‌కు విన్నవించారు. అధినేతలకు తిరుపతిలో జరుగుతున్న విషయాలను ముఖాముఖిగా వివరించిన సందర్భాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో గత ఏడాది అధికారంలోకి వచ్చిన టిడిపి కూటమి ప్రభుత్వం 18నెలల తరువాత తిరుపతి జిల్లా పార్లమెంట్ అధ్యక్ష పదవి ఎంపికలో కొనసాగుతున్న యాదవసంక్షేమకార్పొరేషన్ ఛైర్మన్ నరసింహయాదవ్‌ను తప్పించి మాజీ కేంద్రమంత్రి, ఎంపిగా రెండు సార్లు పోటీచేసిన పనబాక లక్ష్మికి పార్లమెంట్ జిల్లా పగ్గాలు కట్టబెట్టారు. ఆమె నాయకత్వం పెద్దగా సమర్ధనీయం కాదని తెలుగుతమ్ముళ్ళు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. తిరుపతిలో వైసిపికి బలమైన నేతగా మాజీ ఎమ్మెల్యే ,ప్రస్తుత వైసిపి ఉమ్మడిజిల్లా అధ్యక్షుడు భూమన కరుణాకర్‌రెడ్డి తొలినుండి కూడా కొనసాగుతున్నారు. ఆయనతో టిడిపి నేతలు కొందరు లోలోపల లోపాయికారి ఒప్పందంతో మెలగుతున్నారనేది జనంలో వ్యాఖ్యలు. టిడిపి నేతలు కొందరు వైసిపికి కోవర్టులుగా మారారనే ఆరోపణలతో ఫిర్యాదులు అధినేత వరకు చేరాయి.పోరాటం చేసే నేతలు తిరుపతిలో ఎవరున్నారనేది చంద్రబాబు మదిలో బలంగా నాటుకుపోయిన ప్రశ్న. వైసిపి నేతలను ధీటుగా ఎదుర్కొనే నాయకుడి కోసం వెదుకుతున్నారు. పలు రకాలుగా పార్టీ వేగులతో, ఆంతరంగికులతో, ఐవిఆర్‌ఎస్ విధానంలో పలువురి పేర్లు చెప్పినా తిరుపతివాసుల నుండి స్పందన రాకపోయిందనేది సంచలన విషయం.. తిరుపతిలో 2019నుండి 2024 వరకు అసలు టిడిపి పార్టీలో ఊసేలేని, ఉత్సాహంగా లేని కొందరు నాయకులు 2024 ఎన్నికలకు ముందు కండువాలు వేసుకుని ఇప్పుడు తామే టిడిపికి దిక్కని ప్రగల్భాలు పలుకుతుండటంతో మూడునాలుగు దశాబ్దాల పాటు టిడిపిలోనే ఉంటున్న సీనియర్ నేతలు పైకి ఏమీ మాట్లాడలేక స్తబ్ధుగా ఉంటున్నారు. కొందరు నేతలు తమ ఉనికిని చాటుకునేందుకు పెద్ద ఎత్తున సంబరాలు, నగరంలో హోర్డింగ్‌లు, బ్యానర్లు, ప్రకటనలతో హోరెత్తించుకుని సొంత డబ్బా కొట్టుకుంటున్నా ఇదంతా సిఎం చంద్రబాబునాయుడు, యువనేత నారాలోకేశ్ పెద్దగా పట్టించుకునే విషయం కూడా లేదనేది టిడిపి సీనియర్లలో వినిపిస్తున్న మాటలు. ఇప్పటికే పార్టీ శ్రేణులకు,ప్రజాప్రతినిధులకు స్పష్టమైన సంకేతాలు ఆ ఇద్దరు ముఖ్యనేతలు ఇచ్చారు. జనంతో మమేకమై, జనంతోనే ఉన్న వారికే పదవులు వస్తాయని,అంతేగానీ ఉత్తుత్తి ప్రగల్భాలు, సొంత ప్రచారాలు హోరెత్తించినా లెక్కచేయబోమని కూడా ఖరాఖండిగా నిర్మొహమాటగా అధినేత చంద్రబాబు సూచించిన అనేక సందర్భాలు ఉన్నాయి. ఇదే తతంగంతోనే 2024 ఎన్నికలకు కూడా తిరుపతినియోజకవర్గంలో పార్టీ నేతలపై నమ్మకంలేకుండానే చిత్తూరునుండి వైసిపికి చెందిన శ్రీనివాసులును జనసేనపార్టీ తరపున ప్రోత్సహించి టిక్కెట్ ఇవ్వడం,అనూహ్యంగా ఆయన గెలవడం ధీటైన నేతలు టిడిపిలో లేరనేది ఆ పార్టీ అధిష్టానం భావించింది. ఇప్పుడు తిరుపతి అసెంబ్లీ ఇన్‌ఛార్జిగా కూడా ధీటైన నాయకుడు ఒక్కడంటే ఒక్కడు లేడనేది టిడిపి అధిష్టానంకు అందిన సమాచారం.

కలెక్టర్ల కాన్ఫరెన్స్‌కు హాజరైన కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎస్పీ తుషార్ డూడిలు.

ఎపి బ్రాండ్‌ను తిరిగి తీసుకువచ్చాం

- రూ.21 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు
- విద్యుత్ కొనుగోళ్ళలో యూనిట్‌కు రూ.1.20 తగ్గింపు
- ప్రభుత్వ ఆస్తిగానే పిపిపి మెడికల్ కళాశాలలు
- కలెక్టర్ల కాన్ఫరెన్స్ ముగింపులో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు

చిత్తూరు, డిసెంబర్ 18 ప్రభాతవార్త: దెబ్బతిన్న ఆంధ్రప్రదేశ్ బ్రాండ్‌ను తిరిగి తీసుకురాగలిగాం. రూ.21 లక్షల కోట్ల పెట్టుబడులకు రికార్డు స్థాయిలో ఒప్పందాలు కుదిరాయి. విద్యుత్ కొనుగోళ్ళలో యూనిట్‌కు రూ.1.20 మేర తగ్గించాలని లక్ష్యంగా నిర్ణయించాం అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. విజయవాడలో జరుగుతున్న రెండు రోజుల కలెక్టర్ల సమావేశంలో చివరిరోజైన గురువారం సిఎం నారా చంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో పిపిపి మెడికల్ కళాశాలలు నిర్మించడానికి ముందుకు వస్తే వారిని అధికారంలోకి వచ్చాక జైళ్ళలో పెడతామని కొంతమంది బెదిరిస్తున్నారని, ఇలాంటి మాటలు మాట్లాడటం వారి రాజకీయ అజ్ఞానానికి పరాకష్ట అని, పిపిపి మెడికల్ కళాశాలలతో అభివృద్ధి జరుగుతుందని, ఈ పద్ధతిలో ప్రాజెక్టులు చేపట్టినా నిబంధనలు ప్రభుత్వమే చేస్తుందని, ప్రైవేటు వారు కేవలం నిర్వాహకులు మాత్రమేనని సిఎం పేర్కొన్నారు. ఇందులో 70 శాతం ఎన్టీఆర్ వైద్య సేవ పేషెంట్లకు ఉచిత వైద్యం జరుగుతుందని, రెండేళ్ళలో పిపిపి విధానంలో మెడికల్ కళాశాలలు సిద్ధం అవుతాయన్నారు. పీపీఎల రద్దుతో విద్యుత్ వ్యవస్థను నాశనం చేశారని, విద్యుత్ సంస్థల్లో రూ.1.14 లక్షల కోట్ల అప్పులు పేరుకుపోయాయని, రూ.32 వేల కోట్ల టారిఫ్ భారంను ప్రజలపై వేశారని, రూ.1.23 లక్షల కోట్ల భారం డిస్కంలు, ట్రాన్స్‌కోలపై పడిందన్నారు. గత పాలకులు 13 శాతం వరకు వడ్డీలకు రుణం తెచ్చారని, ప్రస్తుతం ఆ రుణాలను రీషెడ్యూలింగ్ చేస్తున్నామని, గత 18 నెలల్లో ద్రవ్యోల్బణంను తగ్గించామన్నారు. తిరుమల ప్రసాదంలో మళ్ళీ నాణ్యత తీసుకువచ్చామని, 18 నెల్లో రాష్ట్రం రికవరీ అవుతుందని, రాష్ట్ర పునర్‌నిర్మాణం సాధ్యమవుతుందని తాను ఊహించలేదన్నారు. జిల్లాల్లో కలెక్టర్లు, ఎస్పీలు జరిగే నేరాలపై కఠినంగా వ్యవహరించాలని, వ్యక్తుల ప్రతిష్ట దిగజార్చేలా సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడితే చూస్తూ ఊరుకోవద్దని, జనవరి 15 నుండి అన్ని శాఖల ఫైల్స్, ప్రభుత్వ సేవలన్నీ ఆన్‌లైలో వుండాలని, ప్రజలు సంతృప్తి చెందేలా పాలనను కొనసాగించాలన్నారు. ఈ సమావేశంలో డిప్యుటీ సిఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, ఇతర మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఆయా శాఖల ప్రధాన కార్యదర్శులు, కలెక్టర్లు, ఎస్పీలు పాల్గొన్నారు.

స్వామిత్వ సర్వే..పన్ను వసూళ్లలో

కుప్పం వెనుకంజెందుకు

- జడ్పీ సిఇఒ రవికుమార్ నాయుడు
- జనవరి నుంచి అన్ని పంచాయతీల్లో ఐవిఆర్‌ఎస్ సర్వే!!

కుప్పంలో జరిగిన సమావేశంలో ప్రసంగిస్తున్న జడ్పీ సిఇఒ రవికుమార్ నాయుడు

కుప్పం,డిసెంబర్ 18 ప్రభాతవార్త గ్రామాల్లో గ్రామకంఠం భూములను గురి ంచి వాటికి పట్టాలు అందించేందుకు చేపట్టిన స్వామిత్వసర్వే, ఇంటి పన్ను వసూళ్లలో కుప్పం నియోజకవర్గం ఎందుకు వెనుకబడిందని జడ్పీ సిఇఒ రవికుమార్ నాయుడు ప్రశ్నించారు. గురువారం జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్‌రావుతో కలసి ఆయన కుప్పం, గుడుపల్లె, శాంతిపురం, రామకుప్పం మండలాల్లో పంచాయతీ కార్యదర్శు లతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సిఇఒ మాట్లాడుతూ కుప్పం సిఎం చంద్రబాబు నాయుడు సొంత నియోజకవర్గం, సొంత జిల్లా అని ఇక్కడబాధ్యతగా పనిచేయాలన్నారు. ఇంటి పన్ను వసూళ్లల్లో సైతం వెనుకబడి ఉన్నారన్నారు. ఈ విషయంగా పంచాయతీరాజ్ శాఖ కమీషనర్ ప్రశ్నిస్తున్నారని పేర్కొన్నారు. అలాగే పది పంచాయతీల్లో ఐవిఆర్‌ఎస్ సర్వే ఉండగా వాటిలో కూడా పనితీరుపై సంతృప్తి రావడం లేదన్నారు. జనవరి కల్లా తొంభైశాతం పనితీరు మెరుగ్గా ఉండాలని ఆదేశించారు. జనవరిలోనే అన్ని పంచాయతీల్లో ఐవిఆర్‌ఎస్ సర్వే వస్తుందన్నారు. స్వర్ణ పంచాయతీ సాధనకు కృషి చేయాలన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్య పనులపై కార్యదర్శులు ప్రత్యేక దృష్టి సారించి ఇంటింటా చెత్త సేకరణ చేయించాలని ఆదేశించారు. స్వామిత్వ సర్వే, స్వర్ణ పంచాయతీ, ఐవిఆర్‌ఎస్‌సర్వేలో ఎందుకు వెనుకబడ్డారని ప్రశ్నించారు. పంచాయతీరాజ్ శాఖ పనులపై కార్యదరు శ్లు దృష్టి పెట్టాలని ఆదేశించారు. సమావేశాల్లో డిపిఆర్‌సి కోఆర్డినేటర్ హరిప్రసాద్‌రెడ్డి, ఎంపిడిఒలు వెంకటేశ్వర్లు, పిఆర్ కుమార్, రాధాకృష్ణ, లక్ష్మీకాంత్, కార్యదర్శులు

సభ్యుల ఆమోదంతోనే పనులు చేపట్టాలి

- గతంలో 6కోట్లతో చేసిన పనుల వివరాలు చెప్పరా..?
- వాడివేడిగా పెద్దపంజాణి మండలమీట్

పెద్దపంజాణి, డిసెంబర్ 18 ప్రభాతవార్త మండలంలో ఇకపై మండల నిధులతో చేపట్టే పనులకు సంబంధించి సభ్యుల ఆమోదంతోనే చేపట్టాలని వైఎస్సార్సీ ఎంపిటిసిలు పేర్కొన్నారు.గురువారం ఎట్టకేలకు ఎంపిపి రెడ్డెప్ప అధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం జరిగింది. వైఎస్ ఎంపిపి జిడి బాబు మాట్లాడుతూ గతంలో జరిగిన పనులకు సభ్యుల ఆమోదం లేకుండా జరిగాయని పేర్కొన్నారు. దీనిపై స్పందించిన వీరప్పల్లి ఎంపిటిసి కెళవాతి సుబ్రమణ్యం గతంలో 6.18 కోట్లతో చేపట్టిన పనుల వివరాలు తెలియజేయాలని డిమాండ్ చేయగా సమావేశం ఒక్కసారిగా వేడెక్కింది. ఎంపిపిరెడ్డెప్ప, ఎంపిడిఒ బాలాజీలు సభ్యులను నచ్చజెప్పారు. లింగాపురం సర్పంచ్ రుద్రమూర్తినాయుడు మాట్లాడుతూ రైతులు సాగు చేసినపంటలకు గిట్టుబాటు ధరలు కల్పించేలా అధికారులుచర్యలు తీసుకోవాలన్నారు. ఆన్‌లైన్‌లో ధరలు, పంటల వివరాలు అందుబాటులో ఉంచితే రైతులకు ఉపయుక్తకర ంగా ఉంటుందని దీంతో రైతులు నష్టపోయే అవకాశం ఉండదన్నారు.అంతకుముందు మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులు,సమస్యలపై చర్చించారు.సమావేశంలో జడ్పీటిసి సుష్మ కీర్తి, పిఎసిఎస్ ఛైర్మన్ శ్రీరాములు, తహశీల్దార్ హనుమంతు నాయక్, ఉప ఎంపిడిఒ శారదాదేవి, జాకీర్ హుసేన్, రాము, ఎస్సై మారప్ప, ఎంపిటిసిలు, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు. అంతకుముందు వైకాపా ఎంపిటిసిలతో ఎంపిపి రెడ్డెప్ప, ఎంపిడిఒ బాలాజీలు చర్చలు జరపగా సభ్యులు ఎట్టకేలకు సమావేశంకు హాజరయ్యారు. ఇటీవలే పూర్తి వివరాలుఇచ్చేదాకా సమావేశంకు వచ్చేది లేదని పేర్కొన్న విషయం విదితమే.

నెల్లూరుతో గూడూరు బంధాన్ని విడదీయవద్దు

మాట్లాడుతున్న జెఎసి నాయకులు

కోట, డిసెంబర్ 18 ప్రభాతవార్త నెల్లూరు జిల్లాతో గూడూరు నియోజకవర్గానికి ఉన్న బంధాన్ని విడదీయవద్దని కోట మండల జెఎసి కన్వీనర్ జనార్ధనం, ప్రసాద్ అన్నారు. గూడూరు నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో కలపాలంటూ కోట మండల జెఎసి నాయకులు మూడవ రోజు గురువారం కోట క్రాస్‌రోడ్డులో నిరాహార దీక్షలు కొనసాగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గూడూరు నియోజకవర్గం నెల్లూరు జిల్లాతో ముడిపడి ఉందని, సంస్కృతి, భాష, యాస ఎన్నో సమ్మిళితమై ఉన్నాయని చెప్పారు. నేడు చిన్న పని కూడా ఈప్రాంత ప్రజలు తిరుపతి జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే 120 కిలోమీటర్లకు పైగా ప్రయాణించాల్సి వస్తుందన్నారు. నాటి ప్రతిపక్ష నేత, నేటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల పర్యటనలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. ఈ నిరసన దీక్షకు బహుజన ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు మీజూరు మాధవ్ సంఘీభావం తెలిపారు. దివ్యాంగులు కూడా శిబిరానికి వచ్చి సంఘీభావం ప్రకటించారు. ఈ దీక్షలో ఆర్గనైజింగ్ సెక్రటరీ మీజూరు మల్లికార్జునరావు, పనబాక హేమంత్, ముమ్మడి సుబ్బయ్య, పోలయ్య, పాల మురళీ తదితరులు పాల్గొన్నారు.



"వార్త"చిత్రం

బైపాస్‌లో వెలుగులులేని విద్యుత్‌దీపాలు

తిరుపతిజిల్లా కలెక్టరేట్‌కు కూతవేటు దూరంలో పూతలపట్టు జాతీయ రహదారిపై చిమ్మచీకట్లు కమ్ముకుంటున్నాయి. ఈ మార్గంలో వాహనదారులకు సౌకర్యంగా విద్యుత్‌దీపాలు ఏర్పాటుచేసినా అవి నెలలతరబడి వెలగడం లేదు. వాహనాల రాకపోకల సమయంలో రోడ్డుదాటే ముందు ప్రమాదంగా మారింది. వెలగని విద్యుత్‌ద్దీపాలను బాగుచేయాలని స్థానికులు కోరుతున్నారు.

ఫోటో: కెఆర్ కిశోర్, ఫోటోగ్రాఫర్-తిరుపతి

అమ్మవారిని దర్శించుకున్న మధ్యప్రదేశ్ హైకోర్టు మాజీ

తిరుచానూరు, డిసెంబర్ 18 ప్రభాతవార్త తిరుచానూరు అమ్మవారిని మధ్యప్రదేశ్ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ దుప్పల వెంకట రమణ గురువారం దర్శించు కున్నారు. అలయ డ్యూ హరీంద్రనాథ్, సూపరింటెండెంట్ ప్రసాద్ స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

కన్నలి కాలువపై వెలసిన దుకాణాలు

అసాంఘిక కార్యక్రమాలకు అడ్డా.. పట్టించుకోని అధికార యంత్రాంగం

కాలువపై వెలసిన అక్రమ దుకాణాలు

తొట్టంబేడు డిసెంబర్ 18 ప్రభాతవార్త తొట్టంబేడు పంచాయతీ పరిధిలో రిలయన్స్ పెట్రోల్ బంక్ దగ్గర నుండి ఎంజీఎం హాస్పిటల్ వరకు రోడ్డు పక్కన ఉన్న కోట్లాది రూపాయల విలువ చేసే ప్రభుత్వ స్థలాలను వైసిపి నాయకులు ఆక్రమించుకొని, చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. ఇంత జరుగుతున్నా...ప్రభుత్వ పరంగా మండలానికి పెద్ద దిక్కుగా భావించే తహశీల్దారు వారి దృష్టిలో ఇటువంటి దురాక్రమణలు కనబడకపోవడంలో ఉన్న నిగూఢం ఏమిటో అర్థం కావడం లేదు. అటు ఇరిగేషన్ శాఖ కూడా తమ పంట కాలువలు ఆక్రమణకు గురవుతుంటే తమకేమీ సంబంధం లేనట్లు, ఇది అసలు తమ ప్రపంచమే కాదన్నట్లు వ్యవహరించడం విస్మయానికి గురిచేసింది.ఈ దుకాణాల సమీపంలో లారీలు ట్రిప్పర్లు నడి రోడ్డుపై అడ్డదిడ్డంగా ఆపడం వలన పలుసార్లు ప్రమాదాలు జరిగి సామాన్యుల ప్రాణాలు గాలిలో కలిసిపోయిన సందర్భాలు ఉన్నాయి.దీనిపై ఏ ఒక్క అధికారి కూడా నోరు మెదపడం లేదు.రెవెన్యూ శాఖలోని కొందరు ఇంటిదొంగలు ఆక్రమణ దారులకు ఎప్పటికప్పుడు సమాచారాన్ని ఇచ్చి వారిని కాపాడుతున్నట్లు మండలంలోని అధికార ఎన్డీయే కూటమి నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కొందరు అధికారులకు మామూళ్ళు ఇచ్చి ఈ దుకాణాలు నడుపుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.దీనిపై కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాజకీయాలకు అతీతంగా కొంతమంది అధికార, అనధికార ప్రముఖులు పై సమస్యలను స్థానిక శాసనసభ్యులు సుధీర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళగా, ఆయన కూడా పై ఆక్రమణలను వెంటనే తొలగించమని సంబంధిత రెవెన్యూ శాఖ అధికారులకు సూచనలు ఇచ్చినప్పటికీ తొట్టంబేడు రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడంపై పలు అనుమానాలకు తావిస్తోంది. దీనిపై శాసనసభ్యులు మరోసారి దృష్టిసారి ఇస్తే బాగుంటుందని ప్రజలు కోరుతున్నారు.

పేకాట శిబిరంపై సిఐ గోపి మెరుపు దాడి

పూతలపట్టు, డిసెంబర్ 18, ప్రభాతవార్త పూతల పట్టు మండలం తలపుల వడ్డేపల్లి గ్రామ సమీపంలో గల గుట్టపై పేకాట ఆడుతున్నారని సమాచారాన్ని గ్రహించి పేకాట శిబిరంపై పూతలపట్టు సీఐ గోపి మెరుపు దాడి చేసి ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. ఇందులో బంగారుపాళ్యం చెందిన మొగులయ్య, పీలేరుకు చెందిన బాబు అనే వ్యక్తులను పట్టుకోగా మిగతా 6 మంది పరారు అయ్యారని తెలిపారు. వీరిపై ఏపీ గేమింగ్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేయడం జరిగిందని పూతలపట్టు పోలీసు తెలిపారు. ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలు ఎవరైనా చేపట్టితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పూతలపట్టు సీఐ గోపి హెచ్చరించారు.

ఊహాలోకాల్లో మాజీ సిఎం జగనన్న

శ్రీకాళహస్తి,డిసెంబర్ 18 ప్రభాతవార్త తిమ్మిని బొమ్మిని చేయగల సమర్థుడు మాజీ ముఖ్యమంత్రి జగనన్న అని తెలుగుదేశం నాయకులు ధ్వజమెత్తారు. గురువారం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఉమేష్ రావు వారి సహచరులు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రెండు నెలలుగా సంతకాలతో ప్రపంచాన్ని తలకిందుల చేయవచ్చునని పిపిపి పద్ధతిని సాకుగా సంతకాల సేకరణ చేయటం గమనిస్తే జనాలను మోసం చేసే పద్ధతిలో కార్యక్రమాలను చేయటం గమనిస్తే ఆయన కుయుక్తులు అర్థమౌతుందన్నారు. ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు పదే పదే పిపిని విధానంలో మెడికల్ కళాశాలల నిర్మాణం చేపట్టినా అవి ప్రభుత్వ కళాశాలల పేరుతోనే నడుస్తాయని వైద్యసేవలు మరింత మెరుగతవుతాయని విషయాన్ని ప్రకటిస్తున్నా జగన్‌రెడ్డి సంతకాలపై మోజుతో ప్రజల దృష్టిలో పడడటానికి గందరగోళం సృష్టిస్తున్నారని ఆరోపించారు. సమావేశంలో తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ ఉమేష్‌రావు, తంగేళ్ళపాలెం పిఏసియస్ చైర్మెన్ బీమాల భాస్కర్, శ్రీకాళహస్తి,పట్టణ టౌన్ బ్యాంకు మాజీ అధ్యక్షుడు డివి నారాయణ, వజ్రం కిషోర్, చిల్లకూరు బాలసుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

పైపు లీకేజ్ లను అరికట్టండి

తొట్టంబేడు డిసెంబర్ 17 ప్రభాతవార్త తోట్టం బేడు పొయ్య పంచాయితీ రామానాయుడు ఎస్టి కాల నీ సమీపంలో మంచినీళ్ల ట్యాంకు పైపు లీకేజీని అరిక ట్టాలని కాలనీమాసులు కోరుతున్నారు. ఈ మేరకు ఇక్కడ మంచినీళ్ళ ట్యాంకు లీకేజీ వలన గ్రామం రోడ్డు బురదమయంగామారి నడపడానికి కూడా వీలు లేని పరిస్థితి ఏర్పడి ఉందని వాపోతున్నారు. దీనిపై పంచాయతీ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

ఘనంగా బైరెడ్డి సాయి ప్రతాప్ రెడ్డి జన్మదిన వేడుకలు

బైరెడ్డిపల్లి, డిసెంబర్ 18 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని తెలుగుదేశం నాయకులు జై కుమార్ గౌడ్ కుమారుడు సాయి ప్రతాప్ రెడ్డి జన్మదిన వేడుకలు నాయకులు, కార్యకర్తల మధ్యలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి బీసీ నాయకులు, మండల తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం శెట్టి,తెలుగుదేశం నాయకులు, కురుబ సంఘం నాయకులు,సిద్ధార్థ కాలేజ్ కరస్పాండెంట్ పాల్గొన్నారు. అనంతరం ప్రజలకు అన్నదాన కార్యక్రమం చేశారు

ఎమ్మెల్యే థామస్‌ను మర్యాదపూర్వకంగా కలసిన మల్లికార్జున



వరదయ్యపాలెం, డిసెంబర్ 18, ప్రభాతవార్త

వరద య్య పాలెం మండలం చెందినస్మైల్ ఎకో ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ పి. మల్లికార్జున, నెల్లూరు ఎమ్మెల్యే జిడి డాక్టర్ థామస్‌ను మర్యాద పూర్వకంగా కలిసి, కంపెనీ కార్యకలాపాలు, దాని మహిళా పరిశుభ్రత ఉత్పత్తుల గురించి వివరించారు. ఈ సంభాషణ సందర్భంగా మల్లికార్జున రుతుక్రమ పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యతను, సరసమైన, నాణ్య మైన శానిటరీ న్యాప్‌కిన్‌లను ప్రోత్సహించడం లో కంపెనీ చొరవలను వివరించారు. డాక్టర్ థామస్ ఎండీ వివరణాత్మక వివరణను అభినందించారు. మహిళల ఆరోగ్యం, పరిశుభ్రతను మెరుగుపరచడానికి స్మైల్ ఎకో ఇండస్ట్రీస్ చేసిన ప్రయత్నాలను ప్రశంసించారు.

ఫల్స్ పోలియో పై అవగాహన

వరదయ్యపాలెం, డిసెంబర్ 18, ప్రభాతవార్తఈ నెల 21వ తేది ఆదివారం జరిగే జాతీయ పోలియో బాగంగా ఎంపీడీఓ వరదయ్యపాళ్ళెం నందు మండల వైద్యాధికారి, మండల అభివృద్ధి అధికారి సమీక్షలో వైద్య ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా లు, పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కార్యక్ర మం నిర్వహించారు. వైద్యాధికారి మాట్లాడుతూ మండలంలోని 0- 5 సంవత్సరాలు గల 3047 మంది పిల్లలకు 28 వాక్సిన్ బూతుల్లో పోలియో చుక్కలు వేయాలని తెలియజేశారు. మండల అభివృద్ధి అధికారి మాట్లాడుతూ కార్యక్రమం జయప్రదం చేయుటకు ముందుస్తు ఏర్పాటు (టామ్ టామ్, శానిటేషన్, డ్రింక్‌వాటర్) బూత్‌ల లెవెల్) చేయాలి అని పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేశారు. వైద్యాధికారులు డా. ద్వయిత్వా, డా.జగదీష్ నాయక్, ఎంపీడీఓ విజయమ్మ, డిప్యూటీ ఎంపీడీఓ బాసి రెడ్డి, సిఈఓ మఎస్.కృష్ణమరాజు, ఐసిడిఎస్ శిల్ప పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వంతో డెల్లా టౌన్‌షిప్స్ అవగాహన ఒప్పందం

తిరుపతి విద్య,డిసెంబర్ 18 ప్రభాతవార్త

తిరుపతి డెల్లా టౌన్‌షిప్‌లు ఆధ్వర్యంలో తిరుపతి నగరంలో డెల్లా వానుదేవ్ కుటుంబకం అనే పేరుతో ఇంటర్నే షనల్ టౌన్‌షిప్‌ను అభివృద్ధి చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో ఒక అవగాహన ఒప్పందాన్ని కుదుర్చు కున్నామ ని డిజైన్ ఫ్యూచరిస్ట్ , డెల్లా టౌన్‌షిప్స్ ప్రతినిధి జిమ్మీ మిస్త్రీ తెలిపారు. ఈ మేరకు గత నెలలో జరిగిన పార్ట్నర్ షిప్ సమిట్ లో అవగాహన ఒప్పందం కూడా చేసుకున్నామని చెప్పారు. ఈ మేరకు తిరుపతి పట్టణంలో వీ 1,400 ఎకరాల సమగ్ర టౌన్‌షిప్ డెవలప్‌మెంట్ చేయనున్నమన్నారు. ఈ టౌన్ షిప్ లో హిందూయిజం, హిందుత్వపై ప్రపంచంలోని మొదటి 5,000 సంవత్సరాల లివింగ్ ఎగ్జిబిషన్‌ను కలిగి ఉందన్నారు.

హెల్మెట్ ధరించి ప్రాణాలను కాపాడుకోండి

తిరుపతి విద్య,డిసెంబర్ 18 ప్రభాత వార్త

స్థానిక ధవలక్షి మనగర్ లోని భాష్యం హైం స్కూల్ విద్యా ర్థులు, పాఠశాల సిబ్బంది ఎమ్ ఆర్ పల్లి పోలిసు సిబ్బంది సమిష్టిగా హెల్మెట్ ధరించాలి అనే అవగాహన ర్యాలీ నిర్వహించి స్థానిక పోలీస్ స్టేషన్, భా ష్యం స్కూల్ కూడలిలో మానవహారం నిర్వహించి హెల్మెట్ ధరించేలా అందరి కి అవగాహన కల్పించారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ గోవిందప్ప మాట్లాడుతూ హెల్మెట్ లేకపోవడం వల్ల తలకు తీవ్రమైన గాయాలై మరణాలు సంభవిస్తున్నాయన్నారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా హ్యాపీ క్లబ్ వేడుకలు

తిరుపతి విద్య,డిసెంబర్ 18 ప్రభాత వార్త

తిరుపతి జి.ఎస్. మాడ వీధి నందు గల శ్రీ చైతన్య పాఠశాల యందు. విద్యా ర్థుల అడాప్షన్ కార్యక్రమంలో భాగంగా " ప్రైమరీ విద్యార్థుల తల్లిదండ్రులతో "హ్యాపీ క్లబ్" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశా లల ఏ.జి.ఎమ్. సురేష్ ముఖ్య అతిధిగా విచ్చేసి, శ్రీ చైతన్య పాఠశాల ఉన్నతికి మూలమైన తల్లి దండ్రు లతో ఇలా నేరుగా "హ్యాపీ క్లబ్" కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషకరమైన విషయమని చెప్పారు. అడాప్షన్ ప్రోగ్రామ్ లో భాగంగా విద్యార్థుల ఎదుగుదల గురించి, వారి ప్రతిభ పాటవాల గురించి ఇలా నేరుగా మాట్లాడడం ఈ కార్యక్రమం ఉద్దేశం అని తెలిపారు. ఈ సందర్భంగా తల్లి దండ్రులకు వివిధ ఆటలు ఆడించారు. వారి నుంచి విలువైన సలహాలను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సురేష్ , జోనల్ ప్రైమరీ కోఆర్డినేటర్ సరస్వతి ,ప్రైమరీ ఇన్చార్జ్ అర్చన,ఉపాధ్యాయులు తల్లిదండ్రులతో విద్యార్థుల ఎదుగుదల గురించి తెలిపారు.

పెనుమల్లంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్

ఏర్పేడు,డిసెంబర్ 18 ప్రభాతవార్త :టిటిడికి అనుబంధంగా నిర్వహిస్తున్న స్విమ్స్ సారథ్యంలో గురువారం ఏర్పేడు మండలం పాపానాయుడుపేటకు సమీపంలోని పెనుమల్లం విలేజ్ హెల్త్ సెంటర్‌లో ఉచిత క్యాన్సర్ స్క్రినింగ్ వైద్య పరీక్షలను నిర్వహించారు.స్విమ్స్ సారథ్యంలో గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్యసేవలు అందించుటకు ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నారు. వైద్యాధికారి డాక్టర్ ఎం.నాగరాజు పర్యవేక్షణలో ఏర్పాట్లను చేపట్టారు.క్యాన్సర్ వ్యాధి లక్షణాలను,ముందస్తు నివారణ చర్యలపై అవగాహన కల్పించారు.కార్యక్రమాల్లో స్విమ్స్ డైరెక్టర్ కం వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఆర్వీ కుమార్ ఆదేశాల మేరకు కమ్యూనిటి మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ కె.నాగరాజ్, నోడల్ ఆఫీసర్లు డాక్టర్ టివిడి ప్రత్యూష, డాక్టర్ ఎం.లలిత్ పర్యవేక్షణలో మెడికల్ ఆఫీసర్లు జి.లావణ్య, స్విమ్స్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హరిత, కార్యదర్శి హరికృష్ణ, స్థానిక నాయకుడు నిరంజన్‌నాయుడు,బాబునాయుడు, కె.మునికృష్ణ, డి.సుబ్రమణ్యంనాయుడు,పిహెచ్‌సి ఎన్ ఎ మంజులాదేవి, ఎం.కవితకుమారి, జి.కుసుమకుమారి, ఎం.తులసి పిహెచ్‌సి,ఆశా వర్కర్కులు సహకరించారు.

హెల్మెట్ ధారణ ప్రాణాలకు శ్రేయస్కరం

– ప్రభుత్వ విప్‌డా॥ కంచర్ల శ్రీకాంత్

కుప్పం, డిసెంబర్ 18 ప్రభాతవార్త ద్విచక్రవాహనదారులు వాహనం నడిపే సమయంలో హెల్మెట్ ధరించి నడిపితే ప్రాణాలకు శ్రేయస్కరమని ప్రభుత్వ విప్, కడ పిఎసి ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. గురువారం రూరల్ సిఐ మల్లేష్ యాదవ్ అధ్వర్యంలో కుప్పం – పలమనేరు జాతీయ రహదారిలో ప్రజలకు రోడ్డు భ ద్రత, హెల్మెట్ ధారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా డా॥ కంచర్ల మాట్లాడారు. ప్రతి ఒక్కరూ తమ ప్రాణాలు తమకు విలువైనవిగా భావించి వాహనాలు నడపాలని సూచించారు. రోడ్డు భద్రత అనేది ప్రభుత్వం యొక్క బాధ్యతమాత్రమే కాదని ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు, వేగనియంత్రణ పాటించడంతో పాటు హెలె ల్మట్ విధిగా ధరించి వాహనాలు నడపాలన్నారు. ఎంతోమంది హెల్మెట్ ధరించక ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు మనసును కలచివేశాయన్నారు. మనకూ ఓ కుటు ంబం ఉందనేది భావించి పరిమితవేగంతో వాహనాలు నడపాలని సూచించారు. కార్యక్రమంలో టిటిడి డైరెక్టర్ వైద్యం శాంతారాం, ప్రజలు పాల్గొన్నారు.

ప్రైవేట్ విద్యాసంస్థలకు మంత్రి లోకేష్ న్యాయం

కుప్పం, డిసెంబర్ 18 ప్రభాతవార్త రాష్ట్రంలోని ప్రైవేట్ విద్యాసంస్థలకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ న్యాయం చేశారని ప్రభుత్వ విప్, కడ పిఎసి ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. గత వైఎస్సార్సీ హయాంలో ప్రైవేట్ విద్యాసంస్థలను వేధించడంలో భాగంగా ఏటా అగ్నిమాపక శాఖ నుంచి ఎన్‌ఒసి తీసుకోవాలని ఇబ్బ ందులకు గురి చేశారన్నారు. ఇటీవలే తాను, ఎమ్మెల్సీలుభూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, వేపాడ చిరంజీవి, ఆలపాటి రాజేంద్రప్రసాద్,రాజశేఖర్‌లు ఈ విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లగా మంత్రి లోకేష్ స్పందించి ఐదేళ్లకు రెన్యువల్ గడువు పెంచారన్నారు. అలాగే పాఠశాలల రెన్యువల్స్‌ను పదేళ్లకు పెంచడం పట్ల మంత్రికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట

గుడుపల్లె,డిసెంబర్ 18 ప్రభాతవార్త సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో కుప్పం నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మౌలిక వసతుల కల్ప నకు పెద్దపీట వేస్తున్నట్లు ప్రభుత్వ విప్, కడ పిఎసి ఛైర్మన్ డా॥ కంచర్లశ్రీకాంత్ పేర్కొన్నారు. గురు వా రం చిన్నబందార్లపల్లి గ్రామంలో నూతనంగా సి మెం ట్ రోడ్డు నిర్మాణానికి ఆయనభూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. అవసరమైన ప్రాంతాల్లో అన్ని చోట్ల రోడ్లు, డ్రైనేజీల నిర్మాణంకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. అన్ని గ్రామాలకు ఎల్ఇడి లైట్ల వసతి కల్పించాలని ఇటీవలే నియోజకవర్గానికి 8వేల ఎల్ఇడి సెన్సర్ లైట్లు పంచాయతీలకు పంపిణీ చేశామన్నారు. గత ప్రభుత్వ పాలనలో గుంతలరోడ్లకు తట్టమట్టి వేసే నాథుడు కూడా కరువయ్యారని నేడు ఆ పరిస్థితి లేదన్నారు. కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ జిఎం రాజు,టిడిపిమండల అధ్యక్షుడు సుబ్బు, మాజీ జడ్పీటిసి బేటప్పనాయుడు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

సంక్షేమ హాస్టళ్ల సంక్షేమమే కూటమి లక్ష్యం - మాజీ ఎమ్మెల్సీ గౌనివారి

శాంతిపురం, డిసెంబర్ 18 ప్రభాతవార్త రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్లలో చదివే విద్యార్థుల సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు పేర్కొన్నారు. హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన వసతులు కల్పించడం జరుగుతోందన్నారు. సిఎస్ఆర్ కార్యక్రమంలో రాష్ట్రంలోని 5వేల హాస్టళ్లను అభివృద్ధి చేయడం జరుగుతోందన్నారు. స్మార్ట్ కిచెన్ పేరిట విద్యార్థులకు రుచి,శుచికర ఆహారం అందించడం జరుగుతోందన్నారు. కేం ద్రం సహకారంతో 221కోట్లతో 65నూతన హాస్టళ్లు నిర్మిస్తున్నట్లు చెప్పారు. హాస్టళ్ల మరమ్మత్తులకు 143 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. వైఎస్‌జగన్ బిసి హాస్టళ్లకు పెండింగ్‌లో ఉంచిన బకాయిలు 178.5కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. విద్యార్థుల బకాయిలు చెల్లించినట్లు చెప్పారు. వైసిపి పాలనలో ఏ వసతి గృహం చూసినా క్షామమే కన్పించేదన్నారు.

రోడ్డుభద్రతపై ప్రజలకు అవగాహన

శాంతిపురం,డిసెంబర్ 18 ప్రభాతవార్త మండలం లోని ఎంకెపురం గ్రామంలో రాళ్లబూదుగూరు ఎస్సై నరేష్ అధ్వర్యంలో రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహనకల్పించారు. పికెఎం ఉడా ఛైర్మన్ డా॥ బిఆర్ సురేష్‌బాబు కార్యక్రమంలో పాల్గొని హెల్మెట్ ధారణతో కలిగే లాభాలు, సురక్షిత డ్రైవింగ్‌పై వివరించారు. టువీలర్ నడిపేవారు విధిగా హెల్మెట్ ధరించాలని మద్యం తాగి వాహనాలు నడపరాదని సూచించారు. నేతలు ఉదయ్‌కుమార్‌నాయుడు, విశ్వనాథనాయుడు, గోపాల్, బాలు, చంద్ర, కన్నన్ పాల్గొన్నారు.

రైలు కిందపడి గుర్తుతెలియని వ్యక్తి మృతి

కుప్పం,డిసెంబర్ 18 ప్రభాతవార్త చెన్నై – బెంగళూరు రైలు మార్గంలో కుప్పంకు కొంతదూరంలో ఓ గుర్తు తెలియని యువకుడు రైలుకింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు గుర్తించామని రైల్వే పోలీసులు తెలిపారు. మృతుడికి సుమారు 25 ఏళ్లు ఉంటాయన్నారు. మృతదేహాన్ని పంచనామాకై కుప్పం ఏరియా ఆస్పత్రికి తరలించామన్నారు. మృతుడి వివరాలు తెలిసిన వారు 9000716436నెంబరుకు సమాచారం అందించాలని కోరారు.

ప్రజాప్రతినిధులు..అధికారులు సమన్వయంతో పనిచేయాలి

రామకుప్పం,డిసెంబర్ 18 ప్రభాతవార్త గ్రామాల్లో సమస్యల పరిష్కారంకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలనిప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం సూచించారు. గురువారం ఎంపిపి సులోచన గుర్రప్పఅధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. డా॥ శ్రీకాంత్ మాట్లాడుతూ నియోజకవర్గంలో పది నెలల్లోనే పరిశ్రమలు పెద్ద ఎత్తున వచ్చాయని వీటితో సుమారు 22వేల ఉద్యోగాలు లభిస్తాయన్నారు. పి4కార్యక్రమంలో1764 బంగారు కుటు ంబాలను మేఘకంపెనీ దత్తత తీసుకుందన్నారు. త్వరలోనే ఎయిర్‌పోర్ట్ నిర్మాణంకు సిఎం చంద్రబాబునాయుడు శ ంకుస్థాపన చేస్తారన్నారు. అర్హులైన ప్రజలకు అధికారులు, నేతలు ప్రభుత్వ పథకాల్లో లబ్ది కలిగించాలని ఆదేశించారు. సమావేశంలో టిటిడి డైరెక్టర్ వైద్యం శాంతారాం, తహశీల్దార్ కౌలేష్, ఎంపిడిఒ లక్ష్మీకాంత్, వైస్‌ఎంపిపి వెంకటరామగౌడు, రెస్కో వైస్ ఛైర్మన్ విశ్వనాథ్, పిఎసిఎస్ ఛైర్మన్ రఫీ, ఎఎంసి డైరెక్టర్ మునేంద్ర నాయక్, ఎంపిటిసిలు, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ లాటరీ విక్రేతలు అరెస్టు

చిత్తూరు, డిసెంబర్ 18 ప్రభాతవార్త: చిత్తూరు టుటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో కేరళ లాటరీ ఆన్‌లైన్ టిక్కెట్లు విక్రయిస్తున్న నలురుగు వ్యక్తులను టుటౌన్ ఇన్స్‌పెక్టర్ నెట్టికంఠయ్య గురువారం అరెస్టు చేశారు. వీరి నుండి ఇన్స్‌పెక్టర్ నెట్టికంఠయ్య 25,200 రూపాయల నగదు, లాటరీ టిక్కెట్లను స్వాధీనం చేసుకున్నారు. వివరాలిలా వున్నాయి. చిత్తూరు జానకారపల్లి వద్ద లాటరీ టిక్కెట్లు విక్రయిస్తున్న వారి సమాచారం టుటౌన్ పోలీసులకు అందడంతో టుటౌన్ ఇన్స్‌పెక్టర్ నెట్టికంఠయ్య తన సిబ్బందితో బుధవారం రాత్రి 10 గంటలకు జాకకారపల్లి జంక్షన్ వద్దకు చేరుకుని అక్కడ గుమిగూడిన వారిపై దాడులు నిర్వహించి కేరళ లాటరీ ఆన్‌లైన్ టిక్కెట్లు విక్రయిస్తున్న చిత్తూరు రామ్‌నగర్ కాలనీకి చెందిన బి.నందకుమార్(52), నిమ్మంకార వీధికి చెందిన సెంథిల్‌కుమారన్(52), మంగసముద్రం లెనిన్ నగర్‌కు చెందిన అన్సర్(50), మురకంబట్టు నాగాలమ్మ వీధికి చెందిన ఎన్.లతీఫ్(28)లను అరెస్టు చేసి వారి నుండి 25,200 రూపాయల నగదును, లాటరీ టిక్కెట్లను స్వాధీనం చేసుకున్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలి : డిఇఓ

తిరుపతి విద్య,డిసెంబర్ 18 ప్రభాత వార్త

తిరుపతి జిల్లా విద్యాశాఖ ,రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం ఢిల్లీ పబ్లిక్ స్కూల్, చిగురువాడ మినీ ఆడిటోరియంలో జిల్లా విద్యాశాఖ అధికారి కె.వి.ఎన్ కుమార్ అధ్యక్షతన మత్తు పదార్థాలను వాడకండి , జీవితాలను బాగుపరచుకోండ, ఒత్తిడి వద్దు ఆత్మవిశ్వాసమే ముద్దు అనే సందేశంతో ప్రత్యక్షంగా 300 మంది విద్యార్థులు పరోక్షంగా జిల్లాలోని ఉన్నత పాఠశాలల విద్యార్థులందరూ వీక్షి ంచేలా ప్రత్యేక చర్యలు తీసుకుని మత్తు పదార్థాల నివారణపై అవగాహన,అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడే సిపిఆర్ డెమో, అలాగే 10వ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు ఒత్తిడి లేకుండా ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు ఎదుర్కొనే విధానంపై యూట్యూబ్ లైవ్ లో సైతం వీక్షి ంచేలా ప్రత్యేక చర్యలు తీసుకొని కార్యక్రమం నిర్వహించారు. జిల్లా విద్యాశాఖ అధికారి కె.వి.ఎన్ కుమార్ మాట్లాడుతూ ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండటం ద్వారా మాత్రమే ఆరోగ్యమైన భవిష్యత్తును నిర్మించుకోవచ్చని అన్నారు.అలాగే రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రమేష్ నాథ్ లింగుట్ల మాట్లాడుతూ మత్తు పదార్థాలు యువత జీవితాలను నాశనం చేస్తున్నాయని అవగాహనతోనే మార్పు సాధ్యమని,విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచడం, అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడే సిపిఆర్ వంటి అంశాలను తెలియజేయడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలియజేస్తూ మా సంస్థతో సమన్వయం చేసి ఈ కార్యక్రమం విజయవంతం చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి కుమార్ కి ధన్యవాదాలు తెలియజేశారు.కార్యక్రమం లో తిరుపతి ఉప విద్యాశాఖాధికారి ఇందిరాదేవి,జిల్లా విద్యాశాఖ ఐటీ సెల్ అధికారి ధనుంజయ నాయుడు,,సమగ్ర శిక్ష సెక్రోటరియల్ అధికారులు డాక్టర్ చంద్ర శేఖర్ నాయుడు,సురేష్,సుధాకర్, చంద్ర శేఖర్ రెడ్డి,రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ ప్రతినిధి డాక్టర్ మొర్రిమేకల దేవరాజులు,తిరుపతి రూరల్ ఎం ఈ ఓ లు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు దుర్గ సముద్రం,మల్లంగుంట ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

హెల్మెట్ పై అవగాహన కార్యక్రమం

పూతలపట్టు, డిసెంబర్ 18, ప్రభాతవార్త పూతలపట్టు మండలం, పేటమిట్ట వద్ద అమర్ రాజా ఫ్యాక్టరీలో పనిచేస్తున్న సుమారు 200 మంది కార్మికులకు హెల్మెట్‌పై అవగాహన కార్యక్రమం సిఐ గోపి నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గురువారం మధ్యాహ్నం 1:00 గంటలకు చిత్తూరు జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ తుషార్ డ్యూడి ఆదేశాల మేరకు చిత్తూరు సబ్ డివిజన్ పోలీస్ ఆఫీసర్ సాయినాథ పర్యవేక్షణలో హెల్మెట్ దారణపై పలు రకాల ప్రజలకు అవగాహన కల్పించారు. ఇదే అంశంపై రెండు వారాలు పాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తా మన్నారు. చాలామంది హెల్మెట్ భారంగా అనుకుంటారని అది ఒక బాధ్యతగా ధరించాలని సూచించారు. ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి అన్నారు. ఇటీవల జరుగుతున్న రోడ్డు ప్రమాదాలలో తలకు గాయాలు కావడం వల్ల అత్యధిక మరణాలు సంభవిస్తున్నాయని గుణంకాలు చెబుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

మా భూమిని ఆక్రమిస్తున్నారని బాధితులు ఫిర్యాదు

రొంపిచెర్ల, డిసెంబర్ 17, ప్రభాతవార్త: మా భూమి ఆక్రమిస్తున్నారని బాధితులు లేట్ రామస్వామి భార్య వి.కుమారి, వెంకటరమణ భార్య చెల్లెమ్మ రొంపిచెర్ల పోలీసులకు, రెవిన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు బాధితులు గురువారం తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి.. మండలంలోని చిచ్చిలివారిపల్లి గ్రామ పంచాయతీ, ముంతావారి పల్లెకు చెందిన వెంకటయ్య పేరుతో సర్వే నెంబరు 29733లో 1.90 సెంట్లు టికెట్ ఇవ్వమని పట్టా ఇచ్చారని తెలిపారు. మా మామ మృతి చెందడంతో మా భర్తలు రామస్వామి, వెంకటరమణ పేర్లతో ఒకరికి 95 సెంట్లు చొప్పున మార్పు చేయడం జరిగిందన్నారు. ఆన్ లైన్‌లో భూమి మా పేర్లతోనే ఉందన్నారు. అయితే మేము బ్రతుకుదెరువు కోసం రొంపిచెర్లలో గుడ్డలు ఉతికి ఐరన్ చేసుకుని జీవనం సాగిస్తున్నామని తెలిపారు. మా గ్రామానికి చెందిన నాగార్జున నాయుడు, సావిత్రమ్మ దౌర్జన్యంతో మా భూమిని ఆక్రమించుకుంటున్నారని తెలిపారు. జేసీబీ సహాయంతో భూమిని చదును చేస్తున్నారని అన్నారు. అలాగే మేము ఊర్లో లేనిది చూసి మాకు తెలియకుండానే మా భూమిలో ఉలవ పంట సాగు చేశారని తెలిపారు. ఇదేమని అడిగితే మీకు దిక్కున్న చోట చెప్పుకోమని చెప్పారని తెలిపారు. దౌర్జన్యంగా దాడులకు పాల్పడుతున్నారన్నారు. తమకు న్యాయం చేయాలని రెవిన్యూ, పోలీసు అధికారులను కోరామన్నారు. అధికారులు మా భూమిని మాకు అప్పగించి

శ్రీకాళహస్తిలో కాంగ్రెస్ సంబరాలు

శ్రీకాళహస్తి,డిసెంబర్ 18 ప్రభాతవార్తశ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ నేతలపై నమోదు చేసిన తప్పుడు కేసును కొట్టివేయటంతో సంబరాలు జరుపుకున్నారు. గురువారం నియోజకవర్గ సమన్వయ కర్త తలపా దామోదర్‌రెడ్డి సారధ్యంలో బాణ సంచా కాలుస్తూ మిఠాయిలు పంచుకున్నారు. నేషనల్ హెరాల్డ్ కేసులో పార్లమెంటు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, సోనియా గాంధీపై అక్రమంగా ఇన్ఫోర్మెంట్ డైరెక్టర్ దాఖలు చేసిన కేసును న్యాయంస్థానం తప్పుడు కేసుగా అభివర్ణిస్తూ కొట్టి వేసిన సందర్భంగా సంబరాలు జరుపుకున్నారు. దేశంలో ప్రతిపక్షాల గొంతు నొక్కటానికి పాలకపక్షం వ్యవహరిస్తుందని ఇది సమంజసం కాదన్నారు. .ఈ కార్యక్రమాల్లో సురేంద్రరెడ్డి, మునికృష్ణయ్య, నాగరాజు, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగుదేశం 'శిక్షణ'కార్యక్రమాలకు శ్రీకాళహస్తి కార్యకర్తలు

శ్రీకాళహస్తి,డిసెంబర్ 18 ప్రభాతవార్త

రాష్ట్ర రాజధానిలో ఏర్పాటు చేసిన తెలుగుదేశం శిక్షణ శిబిరాలకు శ్రీకాళహస్తి నుంచి పలువురు హాజర య్యారు.శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి శిక్షణ కార్యక్రమాలకు ఎవరు హాజరు కావాలనే అంశంపై ఎంపిక చేసారు. రెండురోజుల పాటు అమరావతి జరిగే శిక్షణ కార్యక్రమూలకు ఎంతో ప్రాధాన్యత ఉంది.శిక్షణా తరగతుల్లో పార్టీ ఆవిర్భావం నుంచి ఏ ప్రాతిపదికపై నడుస్తుంది. పార్టీ ప్రధాన భావజాలం ఏమిటి? పార్టీ చరిత్రతో పాటు ఆచరిస్తున్న విధి విధానాలకు సంబంధించి గుంటూరు జిల్లా మాజీ అధ్యక్షులు నెట్టం రఘురామరాజు కేస్ స్టడీస్ గురించి మాజీ ఎంఎల్‌సి అశోక్‌బాబు పలు అంశాలకు సంబధించి శిక్షకులకు వివరించారు. శ్రీకాళహస్తి నుంచి పట్టణ పార్టీ అధ్యక్షుడు విజయకుమార్,నాయుడు,కాసరం రమేష్‌లు హాజరయ్యారు.

బండారుపల్లి పాఠశాలకు కుర్చీల వితరణ

ఏర్పేడు,డిసెంబర్ 18 ప్రభాతవార్త ఏర్పేడు మండలంలోని బండారుపల్లి పూర్వ విద్యార్థులు తమ వంతు సహాయంగా ఫర్నీచర్‌ను వితరణగా బహూకరించారు. గురువారం పూర్వ విద్యార్థులు వివిధ ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉంటున్నారు.ఈ నేపథ్యంలో డిఇఇ ప్రభాకర్‌రెడ్డి, సదాశివపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పూర్వ చంద్రరెడ్డిలు బండారుపల్లికి వచ్చారు.వీరు సుమారు రూ.10వేల ఫర్నీచర్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.రాజవేలుకు అందించారు. ఈ కార్యక్రమాల్లో ప్రధానోపాధ్యాయులు రాజవేలు, సుబ్రమణ్యం, కుమార్‌రాజా, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎర్రచందనం స్వాధీనం-ఒకరు అరెస్టు

తొట్టంబేడు,డిఎసెంబర్ 18 ప్రభాతవార్త శ్రీకాళహస్తి అటవీ పరిధిలోని ఆదవరం అటవీ పరిధిలో ఆక్రమంగా తరలిస్తున్న ఎర్రచందనాన్ని స్వాధీనం చేసుకొని ఒక స్కుగ్గర్‌తో పాటు ఆరు దుంగలు, ఒక ద్విచక్ర వాహనంను స్వాధీనం చేసుకున్నట్లు ఆర్‌ఎస్‌ఎస్టీఎఫ్ పోలీసులు అదుపులో తీసుకున్నట్లు గురువారం తెలిపారు.టాస్క్‌ఫోర్సు హెడ్ ఎల్ సుబ్బరాయుడు కార్యచరణ మేరకు టాస్క్ ఫోర్సు ఎస్సి పి.శ్రీనివాసులు సారధ్యంలో ఎఎస్‌పి జే.కులశేఖర్ పర్యవేక్షణలో డిఎస్‌పి ఎం.డి షరీఫ్ నిర్దేశకత్వంలో ముందుగా అందిన సమాచారం మేరకు దాడులు జరిపినట్లు వివరించారు. చెల్లూరు డ్యాం నుంచి కూంబింగ్ జరపగా అదుపులో తీసుకున్న వ్యక్తి ఆదవరం అటవీ ప్రాంతంలోని తీర్థాల పాల కోన వద్దకు చేరుకోగా అకనకడ కొంత మంది వ్యక్తుల గుమిగూడి కనిపించారు. వారిని సమీపించి చుట్టుముట్టి ప్రయత్నం చేయగా వారి టాస్క్‌ఫోర్సు పోలీసులను చూసి పారిపోతుండగా ఒకరిని అదుపులో తీసుకోగల్గినారని వివరించారు.ఆ వ్యక్తి కర్నాటకకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. ఆ పరిసరాల్లో ఆరు దుంగలు, స్పాదీనం చేసుకున్నారు.పట్టుబడిన వ్యక్తిని తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసుస్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.ఈ కూంబింగ్‌లో ఆర్‌ఐ సాయిగిరిధర్,ఎఆర్‌ఎస్‌ఐ కే.మహేశ్వరనాయుడు, టీంస్థానిక ఎస్‌పిబి పి.దామోదర్‌రావుతోకలసి కూంబింగ్‌లో పాల్గొన్నారు. డిఎస్‌పి వి.శ్రీనివాసులుంరెడ్డి,ఎసిఎస్ జే శ్రీనివాసరావులు పట్టుబడిన ఆతన్ని విచారిస్తున్నారు. ఎస్‌ఐ సిహెచ్ రఫీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

రెడ్డివారిని సత్కరించిన వన్నెకుల క్షత్రియులు

తొట్టంబేడు,డిసెంబర్ 18 ప్రభాతవార్తఉమ్మడి చిత్తూరుజిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మెన్‌గా రెడ్డివారి గురువారెడ్డిని నియమించటం పట్ల వన్నెకుల క్షత్రియ సంఘం హర్షం వ్యక్తం చేసింది. కూటమి ప్రభుత్వంలో ఆది నుంచి సేవలందిస్తున్న రెడ్డివారి గురువారెడ్డి సేవలను గుర్తించిన ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఎవరి సిఫార్సు లేకుండా పదవిని అ ందించటం అభినందనీయం అని అభివర్ణించారు.ఈ మేరకు రెడ్డివారి గురువారెడ్డిని గురువారం వన్నెకుల క్షత్రియ సంఘం కార్పొరేషన్ డైరెక్టర్ సీనియర్ నాయకులు రెడ్డివారి చిన్నారెడ్డి,,బొబ్బిలి రెడ్డి, హరి,సుబ్రమణ్యంయాదవ్, ఆర్ శివశంకర్‌రెడ్డి, శంకర్, రవిచంద్రబాబు తదితరులు సత్కరించి పూల మాలలతో అభినందించారు.

యు.టి.ఎఫ్ తొట్టంబేడు కమిటి

తొట్టంబేడు,డిసెంబర్ 18 ప్రభాతవార్త తొట్టంబేడు మండల యుటిఎఫ్ కమిటిని గురువారం ఎన్నుకున్నట్లు ప్రకటించారు. శ్రీకాళహస్తిలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు సమావేశమై తొట్టంబేడు మండల నూతన కమిటిని ఎన్నుకున్నారు.అధ్యక్షులు ఏ. సూర్య, ప్రధాన కార్యదర్శిగా బి.రవి కుమార్,లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. కాగా ఇతర కమిటి గౌరవాధ్యక్షులుగా సుబ్రమణ్యం, వేణుగోపాల్, శిరీష, కోశాధికారిగా రామకృష్ణలు ఎన్నిక కాగా సభ్యులుగా కుమారస్వామి, జి.శ్రీనివాసులు ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించారు. కొత్తగా ఎన్నుకున్న కమిటి నాయకులు ఉపాధ్యాయ,ఉద్యోగ సమస్యల పరిష్కారానికి అశిశ్రాంతంగా పోరాటాలు నిర్వహించుటకు వెనుకాడమని ప్రకటించారు.

ఘనంగా లిటిల్ ఎల్లి పాఠశాల 12వ వార్షికోత్సవం

తిరుపతి విద్య,డిసెంబర్ 18 ప్రభాత వార్త

స్థానిక మహతి ఆడిటోరియం లో గురువారం లిట్టిల్ ఎల్లి పాఠశాల 12 వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి, మున్సిపాలిటీ కమిషనర్,ఇన్చార్జి జాయింట్ కలెక్టర్ నారపరెడ్డి మౌర్య ,లెఫ్టినెంట్ కల్నల్ సందీప్ శంకర్,విఠల్ బండారి,పాఠశాల డైరెక్టర్స్ వైష్ణవి ,వినోద్ చైతన్య విచ్చేసారు .ఈ సందర్భంగా కమిషనర్ మౌర్య మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలి అనితెలిపారు. విభా అనే నినాదంతో వార్షికోత్సవం జరిగింది.తుడా చైర్మన్ డాలర్స్ ద్వారా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలన్నారు. విద్య పేదరికాన్ని దూరం చేస్తుందన్నారు. ప్రతిఒక్కరూ ఉన్నత విద్యను అభ్యసించి మంచి స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షి ంచారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ సందర్శకులను ఆకట్టుకుంది.

ఫార్మసీ విద్యార్థులకు ప్రేరణ తరగతులు

తిరుపతి విద్య,డిసెంబర్ 18 ప్రభాత వార్త ఎస్ వి యూ ఫార్మసీ కళాశాలలో కొత్తగా చేరిన మొదటి సంవత్సరం విద్యార్థులకు ప్రేరణ తరగతులను విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య టాటా నర్సింగరావు గురువారం ప్రారంభించారు. వారు మాట్లాడుతూ విద్యార్థులు విశ్వవిద్యాలయంలో ఎలా మెలగాలో , ఎలా విద్యను అవగాహన చేసుకోవాలో వివిధ కోణాల్లో వివరించారు.యస్వీయూ రెక్టార్ ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు మాట్లాడుతూ ఫార్మసీ కళాశాల పురోగతి, ఈ కోర్సు చదవటం వల్ల కలిగే ఉపాధి అవకాశాలను గురించి తెలియజేశారు.ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ఫార్మసీ విద్యలో మెళకువలు, విధి విధానాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీన్, ఆచార్య విజయ సారథి రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చంద్రబాబునాయుడు ప్రతిభ ఆజరామం

తొట్టంబేడు, డిసెంబర్ 18 ప్రభాతవార్త రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ప్రతిభను గుర్తించిన ఎకనామిక్స్ టైం ఆఫ్ ఇండియా 2025 బిజినెస్ రీఫర్మర్ అవార్డును ప్రకటించి అభినందనీయం అని మాజీ తొట్టంబేడు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మెన్ జయచంద్రానాయుడు అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇలాంటి లక్షణాలున్న నాయకుని నాయకత్వంలో పని చేయటం తమ అధృష్టమన్నారు.ఇది ప్రతి కార్యకర్త గర్వించదగ్గ విషయం.రాష్ట్రాన్ని అభివృద్ధి దశలో తీసుకుపోతూ మహిళలకు ఉపాధి కల్పించటంలో అయితే నేని రైతుల అభివృద్ధి కొరకై వినూత్న వ్యవసాయ పద్ధతులను అవలంభించటంలో నిరుద్యోగ యువతకు సాంకేతిక రంగంలో నైపుణ్యం కొరకు ఉపాధి అందించటంలో తనదైన శైలిలో ప్రయత్నిస్తూ, పారిశ్రామికంగా వినూత్న వ్యాపార నమూనాలు, ఆధునిక సాంకేతికతను వాడకం స్థిరమైన వ్యాపారాలు, ఉపాధి కల్పన ఇతర ఏ రాష్ట్రాలకు రాని పెట్టుబడులు తీసుకు వచ్చిన ఘనత ముఖ్యమంత్రికి దక్కుతుందని కొనియాడారు. ఆయన పర్యవేక్షణలో స్థానిక శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నారని జయచంద్రనాయుడు వివరించారు.

ఎంపీపీ లక్ష్మిపతి రాజును సన్మానించిన ఇళ్ళత్తూరు గ్రామ దళిత నేతలు

విజయపురం, డిసెంబరు 18 ప్రభాతవార్త: విజయపురం మండల పరిషత్ అధ్యక్షుడిగా ఎన్నికైన లక్ష్మిపతిరాజుని మండలంలోని ఇళ్ళత్తూరు దళితవాడకు చెందిన తెలుగుదేశం పార్టీనాయకుడు, మాజీ కో-ఆప్షన్ మెంబరు ఎస్.ఏళుమలై, గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు జైపాల్, గ్రామ కమిటీ కార్యదర్శి మునస్వామి, ఆలిండియా అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ఎం.బాబు, దళిత నాయకులు పి.జ్యోతి, ఎస్.వెంకటేశులు గురువారం వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలసి శాలువ కప్పి సన్మానించారు. వారు మాట్లాడుతూ మా పంచాయతీ పరిధిలోని దళితవాడ దుస్థితిని వివరించి, అభివృద్ధి చేయాల్సిందిగా కోరారు. నిరుద్యోగ దళిత యువకులు గంజాయి, మద్యపానాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని వివరించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజాప్రతినిధులతో, అధికారుల దృష్టికి తీసుకెళ్లి పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ప్రకృతి వ్యవసాయంతో లాభాలు

విజయపురం, డిసెంబరు 18 ప్రభాతవార్త: ప్రకృతి వ్యవసాయంతో అధికలాభాలు పొందవచ్చని ఏవో రజనికుమారి పేర్కొన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు సమావేశం నిర్వహించి అవగాహన కల్పించారు. వ్యవసాయ సాగులో రసాయనిక ఎరువులు, క్రిమి సంహారక మందులు పిచికారి వలన కలుగు అనర్థాలను వివరించారు. ప్రతి ఒక్కరు ప్రకృతి వ్యవసాయం వైపు దృష్టి మళ్లించాలని కోరారు. అనంతరం ఎంపీపీ ఈ సైకిల్‌ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మిపతిరాజు, ఎంపీడీవో రాజేంద్ర, సింగిల్‌విండో అధ్యక్షుడు బాబుయాదవ్, మండల టీడీపీ అధ్యక్షుడు రమేష్‌రాజు, నాయకులు మునిభాస్కర్‌రాజు,ట్రైనర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడిని సత్కరించిన నేతలు

విజయపురం, డిసెంబరు 18 ప్రభాతవార్త: చిత్తూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు షణ్ముగంరెడ్డిని పుత్తూరులో గురువారం మండల టీడీపీ మాజీ అధ్యక్షుడు దశరథరాజు, ఐటీడీపీ కో-ఆర్డినేటర్ కపిల్ పూలమాల శాలువలతో సత్కరించారు. టీడీపీ లీగల్‌సెల్ కార్యదర్శి పురుషోత్తం గజమాలతో సత్కరించారు. మండలం నుంచి పలువురు టీడీపీ నాయకులు ఆయనను శాలువతో సత్కరించారు.

ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యకరం : ఎవో

కేవీబీ పురం, డిసెంబరు 18 ప్రభాతవార్త: వ్యవసాయ గ్రామాల్లో కేవీకే చేసి తద్వారా మరింత మందికి ఐసీఆర్‌పీల ద్వారా ప్రకృతి వ్యవసాయ విధానాలు తెలిపి, భూమి ఆరోగ్యం మన ఆరోగ్యం కాపాడుకోవాలని ఎంటీ వెంకటాచలం పేర్కొన్నారు. ఆరోగ్యం పోషణ గురించి జిల్లా ఎన్ఎఫ్ఎఫ్ ఎల్లమ్మ పలు సూచనలు, సందేహాలను వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యకరంగా ఉండడమే కాకుండా పంటలు అధిక దిగుబడులు అందిస్తాయని కావున ప్రకృతి వ్యవసాయంపైన మగ్గు చూపాలని రైతాంగాన్ని ఆమె కోరారు. అదే విధంగా ప్రతి ఇంట్లో కూరగాయలు విత్తనాలు నాటిపండించుకోవాలని తెలిపారు. సమావేశంలో ఎంపీడీవో మాలతి, సిరి కల్చర్ శైలజ, ఏపీఎం ఇందిరాగాంధీ, ఎఫ్ఎంటీఎస్ గణేష్, సిద్ధమ్మ, సుద, ఐసీఆర్‌పీలు పాల్గొన్నారు.

జిల్లా స్థాయిలో మెగా జాబ్ మేళా

తిరుపతి కలెక్టరేట్, డిసెంబర్ 18 ప్రభాతవార్త పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) అధ్వర్యంలో పట్టణ ప్రాంతంలో (తిరుపతి కార్పొరేషన్, గూడూరు, పుత్తూరు, నాయుడుపేట, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట, వేంకటగిరి మునిసిపాలిటిలు నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి మెప్మా అధ్వర్యంలో తొలిసారిగా మహిళా సంఘాల సభ్యుల పిల్లలు భవిష్యత్తుని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం గురువారం ఉదయం 9.00 గంటలకు కచ్చపి ఆడిటోరియం, తుడా ఆఫీస్ దగ్గర, తిరుపతి నందు జిల్లా స్థాయిలో మెగా జాబ్ మేళా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ జాల. ఎఫ్రాయిమ్ . మాట్లాడుతూ ప్రతి నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.జిల్లా ఎల్ హెచ్ స్పెషలిస్ట్ ప్రమీల ఎల్ బి వెంకట రమణ హెచ్ ఎన్ టి. జయరాం , జిల్లాలోని మెప్మా సిబ్బంది పీఎంఎం, టీఎంసీ, సీఓలు, ఆర్ పి పాల్గొన్నారు.

అమ్మవారి ఆలయానికి క్యాష్ కౌంటింగ్ మిషన్ విరాళం

తిరుచానూరు, డిసెంబర్ 18 ప్రభాతవార్త తిరుచానూరు శ్రీ పద్మావతీ అమ్మవారి ఆలయానికి తిరుచానూరు కెనరా బ్యాంక్ ప్రతినిధులు గురువారం క్యాష్ కౌంటింగ్ మిషన్ ను విరాళంగా ఆలయంలో అందించారు. ఈ మేరకు క్యాష్ కౌంటింగ్ మిషన్ ను ఆలయ డిప్యూటీ ఈవో శ్రీ హరీంద్రనాథ్ కు కెనరా బ్యాంక్ ప్రతినిధులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఏఈవో శ్రీ దేవరాజులు, సూపరింటెండెంట్ శ్రీ మునిచెంగల్ రాయలు, ఇతర అధికారులు కెనరా బ్యాంక్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎపి ఎన్‌జిఓ నూతన కార్యవర్గం

శ్రీకాళహస్తి,డిసెంబర్ 18 ప్రభాతవార్త తిరుపతిజిల్లా ఎన్‌జిఓ అసోసియేషన్ జిల్లా చైర్మెన్ సురేష్‌బాబు సూచనలతో శ్రీకాళహస్తి ఎన్‌జిఓ హోంలో గురువారం తాలుకా ఎన్‌జిఓ ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల నిర్వహణ అధ్యక్షులుగా ఎం.శ్రీనివాస్, సహాయ ఎన్నికల అధికారి బి.లలిత్,పరిశీలకులుగా రఘు వ్యవహరించారు. 16 పోస్టులకు 18 నామినేషన్లు దాఖలైనట్లు జరిగింది. రెండు నామినేషన్లు సక్రమంగా లేనందువల్ల రెండు తిరస్కరించినట్లు ప్రకటించారు.అధ్యక్షులుగా పంచాయతీరాజ్‌శాఖకు చెందిన చెంచురత్నం యాదవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల నిర్వాహకులు ప్రకటించారు. అలాగే ఇతర పోస్టులకు సంబంధించి కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారన్నారు. సహాయ అధ్యక్షులుగా కే.హరినాథ్‌ను అలాగే ఉపాధ్యక్షులుగా ఇ.రమేష్‌రెడ్డి, జి.తులసీరాం, టి.రవీంద్రనాథ్, కె.శివకుమార్, మహిళా ఉపాధ్యక్షురాలుగా వి.శాంతకుమారి, కార్యదర్శిగా బి.బాలచంద్రయ్య, కార్యనిర్వాహక కార్యదర్శిగా పి.వెంకటముని, సంయుక్త కార్యదర్సులుగా టి.సూర్యప్రకాష్‌రెడ్డి, పి.గోవిందస్వామి, కే.మంజునాథరాజు, వి.భారతి, మహిళా సంయుక్త కార్యదర్శిగా ఉమాదేవి, కోశాధికారిగా వి.గంగయ్య, డిఇసిగా పి.సుధాకర్‌లను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఎన్నికల అధికారులు కొత్త కార్యవర్గంచే ప్రమాణ స్వీకారం చేసారు. తిరుపతిజిల్లా చైర్మెన్ సురేష్‌బాబు మాట్లాడుతూ ఉద్యోగాల్లో చైతన్యం నింపాలని రాష్ట్ర అధ్యక్షులు ఆలపర్తి విద్యాసాగర్, డివిరమణల నాయకత్వం బలపడే విధంగా కార్యక్రమాలు రూపొందించుకొని అమలు చేయాలని సూచించారు.

బ్యాటరీ వాహనం విరాళం

శ్రీకాళహస్తి,డిసెంబర్ 18 ప్రభాతవార్త శ్రీకాళహస్తీశ్వరాలయానికి గురువారం కెనరా బ్యాంకు బ్యాటరీ వాహనాన్ని విరాళంగా అందించారు. సుమారు రూ.5.5లక్షల విలువ చేసే 8 సీట్ల కేపాసిటి కల్గిన వాహనాన్ని జనరల్‌మేనేజర్ వి.పాండురంగ మితంతయ్య ట్రస్టుబోర్డు చైర్మెన్ కొట్టెసాయి ద్వారా విరాళాన్ని అందించారు.ఈ కార్యక్రమాల్లో మేనేజర్ త్రివేణి, మేనేజర్ వి.రామమోహన్, డివిజనల్‌మేనేజర్ సువర్ణకృష్ణ, ఇఇ ఇన్‌చార్జి శ్రీనివాసులురెడ్డి ప్రోటోకాల్ ఇఓ మోహన్ తదితరులు పాల్గొన్నారు. ఆలయాధికారులు బ్యాంకు అధికారులను ఘనంగా సత్కరించి, ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేసారు. బ్యాంకు సహకారాన్ని ఆలయాధికారులు అభినందించారు.

నిత్యాన్న ప్రసాదానికి వైజాగ్ వాసుల విరాళం

ఎపిఎన్జీవో అధ్యక్షుడుగా చెంచురత్నం యాదవ్

శ్రీకాళహస్తి,డిసెంబర్ 18 ప్రభాతవార్త శ్రీకాళహస్తిలోని కొత్తపేటలోని ఎపిఎన్‌జిఓ భవనంలో గురువారం ఉద్యోగుల సర్వసభ్యసమావేశం జరిగింది.ఈ సమావేశంలో ఉద్యోగులు కొత్త అధ్యక్షుని ఎన్నికను జరుపుకున్నారు.మూడవ సారి అధ్యక్షుడుగా చెంచురత్నం యాదవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉత్కంఠ భరితంగా జరిగిన ఎన్నికల్లో చెంచురత్నంనే మరోసారి ఎన్నుకోవటం గమనిస్తే ఉద్యోగుల సమస్యలపై ఆయన స్పందనకు నిదర్శనం గా చెప్పవచ్చు.శ్రీకాళహస్తి పరిసరాల్లోని ఉద్యోగులకు ఏ సమస్య వచ్చినా నేనున్నానని ముందుండి పరిష్కరించే చెంచు రత్నం యాదవ్‌ను మూడవ సారి ఎన్నుకున్న తరువాత చెంచురత్నం యాదవ్ మాట్లాడుతూ నేడు ప్రభుత్వంలో ఎన్నో సమస్యలున్నాయి.వాటిని పరిశీలించి పరిష్కరిస్తామని ఉద్యోగులకు అండగా ఉంటామని వివరించారు.నూతనంగా ఎన్నుకున్న అధ్యక్షుని ఎన్‌జిఓల సంఘం,విఆర్‌ఓలు భారీ ఎత్తున గజమాలలతో సత్కరించారు.

నిత్యాన్నదాన పథకానికి వైజాగ్‌భక్తుల విరాళం

శ్రీకాళహస్తి,డిసెంబర్ 18 ప్రభాతవార్త శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి భక్తుల నుంచి విశేష స్పందన వస్తుంది.ఈ నేపథ్యంలో గురువారం వైజాగ్‌కు చెందిన శివభక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.తరువాత ఎఇఓ మోహన్‌తో కలసి తాము నిత్యాన్నదాన ప్రసాదానికి విరాళం ఇవ్వాలని భావిస్తున్నా మన్నారు.ఈ నేపథ్యం రాజారామ్ దంపతులు విరాళం రూ.99వేలును విరాళంగా అందించారు. విరాళం అందించిన వారికి స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనంతో పాటు వేదపండితుల ఆశీర్వచనం,స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలను అందించారు. ఏర్పాట్లను ఎపిఆర్‌ఓ రవి పర్యవేక్షించారు.

తిరుపతి డివిజన్

భక్తులకు అన్నదానం

తిరుచానూరు, డిసెంబర్ 18 ప్రభాతవార్త కేంద్ర విమానయాన శాఖ అమ్మత్తులు శ్రీ కింజరాపు రామ్మోహన్ నాయుడు జన్మదినం సందర్భం గా ఎడిపై పాఠశాల అధినేత ప్రణీత్ తిరువనూరు గ్రామ ప్రజలు మరియూ ఆలయ భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్య ప్రజలు పాలుగోని ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మారెన్నో రామ్మోహన్ నాయుడు గారు జరుపుకోవాలని ఆశీర్వదించారు.

బాల్య వివాహాలు, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు

తిరుపతి యూనివర్సిటీ, డిసెంబర్ 18 ప్రభాతవార్త విద్యావంతులైన పిల్లలే సమాజానికి, సంస్కృతికి నిజమైన సంపద. ఆధునిక విద్య ద్వారానే ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవడం సాధ్యమవుతుంది" అని శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ మహిళా అధ్యయన కేంద్రం డైరెక్టర్ ప్రొఫెసర్ డి. సాయి సజాత పేర్కొన్నారు.శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ మహిళా అధ్యయన కేంద్రం, విస్తరణ కేంద్రం మరియు తిరుపతికి చెందిన ప్రగతి స్వచ్ఛంద సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి సిబ్బందికి "బిహేవియరల్ చేంజ్ కమ్యూనికేషన్ (తీదిది) మరియు కౌన్సిలింగ్ మెళకువలు" అనే అంశంపై ఒకరోజు శిక్షణా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాస్ సంస్థ డైరెక్టర్ బి. సునంద , ప్రగతి సంస్థ ప్రాజ క్ట్ కోఆర్డినేటర్ కె.నారాయణ, మహిళా అధ్యయన కేంద్రం అకాడమిక్ కన్సల్టెంట్స్ డాక్టర్ రమణ, డాక్టర్ రాజరాజేశ్వరి, డాక్టర్ సునీత, ప్రగతి ఎన్జీవో క్షేత్రస్థాయి సిబ్బంది మరియు సహాయ సిబ్బంది వరలక్షి , ఉమాదేవి, భానుమతి తదితరులు పాల్గొన్నారు.

నారాయణవనంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు

నారాయణవనం, డిసెంబర్ 18 ప్రభాతవార్త : మండలకేంద్రంలోని నారాయణవనం మేజర్ పంచాయతీ గ్రామ చావడీ సమీపంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న అవార్డు గ్రహీత, దళితుల పాలిటి ఆరాధ్య దైవం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 8 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఉపాధ్యక్షులు డి గోవిందస్వామి, కార్యదర్శి మహేష్, బిఎస్పీ సత్యవేడు ఇంచార్జీ కె ధనంజయులు ఆధ్వర్యంలో సుమారు 100మంది దళిత సోదరులు, అభిమానుల ఆధ్వర్యంలో ప్రారంభించారు. కార్యక్రమంలో భారీ స్థాయిలో అంబేద్కర్ అభిమానులు, యువకులు పాల్గొన్నారు. అయితే విగ్రహంపై ఎవరైనా దాడి చేస్తారో ఏమో అనే అనుమానంతో స్థాని

పల్స్ పోలియోను విజయవంతం చేయండి

- డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ హరిత

బాలాయపల్లి, డిసెంబర్ 18, ప్రభాతవార్త

ఈ నెల 21 నుంచి జరిగే పల్స్ పోలియోను విజయవంతం చేయాలని డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ హరిత తెలిపారు. బాలాయపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో జరిగిన సమావేశంలో డాక్టర్ లిఖిత, డాక్టర్ వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు అంగన్వాడి సిబ్బందితో జాతీయ పోలియో చుక్కలు కార్యక్రమము పై సమావేశం నిర్వహించిన డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ నిర్వహించారు. ఈనెల 21, 22, 23 తేదీలలో 3700 మంది చిన్నారులను గుర్తించి పోలియో చుక్కలు వేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వైద్యాధికారిణి డా.లిఖిత తెలిపారు. మండలంలోని 55 పోలియో కేంద్రాలు ఏర్పాటు చేసి పోలియో చుక్కలు అంగన్వాడి ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు ద్వారా పోలియో చుక్కలు వేస్తామని తెలిపారు. ఈనెల 21న 55 పోలియో బూతుల్లో పోలియో చుక్కలు వేస్తారు. 22 23 తేదీలలో మిగిలిన వారికి ఇంటింటికి వెళ్లి వైద్య సిబ్బంది పోలియో చుక్కలు వేస్తారని వైద్యాధికారిణి డా.లిఖిత వివరించారు. పోలియో రహిత సమాజమే లక్ష్యమని డాక్టర్ వెంకటరెడ్డి చెప్పారు.

గూడూరు డివిజన్

రైల్వేస్టేషన్‌ను పరిశీలించిన చెన్నై డిఆర్ఎం

నాయుడుపేట, డిసెంబర్ 18 ప్రభాతవార్త

నాయుడుపేటలోని రైల్వేస్టేషన్‌ను చెన్నై డీఆర్ఎం శైలేంద్రసింగ్ గురువారం పరిశీలించారు. ఆయన ప్రత్యేక రైలులో నాయుడుపేటకు చేరుకున్నారు. ఆయనకు రైల్వే సూపరింటెండెంట్ సిహెచ్ చిరంజీవి, పలువురు రైల్వే ఉద్యోగులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రైల్వేస్టేషన్ పరిసరాలతో పాటు రైల్వే ఉద్యోగులు నివాసం ఉంటున్న రైల్వే క్వార్టర్స్, ప్రయాణికులు విశ్రాంతి తీసుకునే గది, టికెట్ కౌంటర్, పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైల్వే డిఆర్ఎం శైలేంద్రసింగ్‌ను ఎన్ఎస్ఆర్ కాలనీవాసులు కలిసి రైల్వే గేటును తెరిపించాలని విజ్ఞప్తి చేశారు. రైల్వేగేటును తిరిగి తెరిపించలేమని, అండర్ బ్రిడ్జి ఏర్పాటుకు కలెక్టర్ నుంచి అనుమతులు పొందాలని రైల్వే డీఆర్ఎం సమాధానమిచ్చారు.

ప్రజాదర్బార్‌ను సద్వినియోగం చేసుకోండి

- ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ

సూళ్లూరుపేట, డిసెంబర్ 18 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ అన్నారు. గురువారం సూళ్లూరుపేట మున్సిపాలిటీ పరిధిలోని మన్నారుపోలూరు విఎంఆర్ నగర్‌లో గుడ్‌మార్నింగ్ సూళ్లూరుపేట కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు తమవంతు కృషి చేస్తామని తెలిపారు. ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న టిడ్కో ఇళ్లను త్వరలోనే లబ్ధిదారులకు అందజేస్తామని తెలిపారు. విఎంఆర్ నగర్‌లో మౌలిక సదుపాయాలైన మంచినీరు, విద్యుద్దీపాలు, రోడ్లు, డ్రైనేజి వ్యవస్థలను మెరుగుపరిచేందుకు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా పలువురు ఆమెకు వ్యక్తిగత సమస్యలపై వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ ఆకుతోట రమేష్, ఎఫ్ఎస్‌సిఎస్ ఛైర్మన్ ఎజి కిషోర్, టిడిపి నేతలు తిరుమూరు సుధాకర్‌రెడ్డి, వెంకటేష్ యాదవ్, సురేష్‌నాయుడు, అలవల శ్రీనివాసులు, కొండలరావు, మున్సిపల్ కమిషనర్ కె.చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

పేదలకు దుస్తులు పంపిణీ

గూడూరు, డిసెంబర్ 18, ప్రభాతవార్త

గూడూరు పట్టణంలోని త్యాగరాజ వీధిలో ఉన్న శ్రీ కళ్యాణ వీరభద్ర స్వామి దేవస్థానంలో సనిశెట్టి వెంకట శ్రీదర్ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల సహకారంతో రెడ్ సంస్థ ఆధ్వర్యంలో దివ్యాంగులకు దుస్తులు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రెడ్ సంస్థ నిర్వాహకులు సుధీర్ మాట్లాడుతూ వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం ఇలా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని వెల్లడించారు.

కావాలనే తనపై తప్పుడు ఆరోపణలు : ఈవో నవీన్‌కుమార్

గూడూరు, డిసెంబర్ 18, ప్రభాతవార్త

జీతాలు చెల్లించకుండా పారిశుద్ధ్య కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్నారంటూ తనపై నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని తూర్పు కనుపూరు ముత్యాలమ్మ ఆలయం ఈవో నవీన్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ఆయన దేవాదాయ శాఖ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సిబ్బందిని అవహేళన చేస్తున్నట్లుగా, జీతాలు ఇవ్వకుండా, ఆఫీసులో మద్యపానం సేవిస్తున్నాడు అంటూ నాపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని తీవ్రంగా తెలిపారు. ఎవరైతే పనిచేయకుండా సిబ్బంది ఉన్నారో అటువంటి వారు మాత్రమే తనపై ఆరోపణలు చేస్తున్నారని తెలిసిందని, దీనికి రాజకీయ కారణాలు కూడా తోడయ్యాయని ఆయన అన్నారు. పలుమార్లు కొందరు సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం వహించడంతో క్రమం తప్పకుండా విధులకు హాజరుకావాలని తాను సూచించడం జరిగిందన్నారు. ఎంత చెప్పినా వారు వినకపోవడంతో వారిలో మార్పు రావాలని మూడు రోజుల క్రితం వారిని కొద్దీ రోజులు విధుల నుండి పక్కన పెట్టడం జరిగిందన్నారు. కావాలనే కొందరు నాపై పనిగట్టుకుని దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.. పోలీసులకు కూడా ఫిర్యాదు చేశామన్నారు. ఈ విషయాన్ని స్థానిక శాసనసభ్యులు కూడా వివరించడం జరిగిందన్నారు. ఆలయ సిబ్బంది కూడా ఉన్నారు.

ఆరోగ్యంగా ఉండేందుకు ధ్యానం ఎంతో అవసరం

- మాజీ చైర్ పర్సన్ పోనక దేవసేనమ్మ

గూడూరు, డిసెంబర్ 18, ప్రభాతవార్త

ఆరోగ్యంగా ఉండేందుకు ధ్యానం ఎంతో అవసరమని, ఈ నెల 21న క్యూఆర్ కోడ్ ద్వారా ప్రతి ఒక్కరు పేర్లు నమోదు చేసుకోవాలని స్వచ్ఛ ఆంధ్ర సంస్థ మాజీ చైర్ పర్సన్ పోనక దేవసేనమ్మ పిలుపునిచ్చారు. గురువారం గూడూరు పట్టణంలోని పారిశ్రామికవేత్త పోనక శివకుమార్ రెడ్డి నివాసంలో రామచంద్ర మిషన్ సభ్యులతో కలసి ఆమె ఈ ప్రపంచ ధ్యాన దినోత్సవ గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేవసేనమ్మ మాట్లాడుతూ దాజీతో ఆన్లైన్లో ధ్యానం చేసే అవకాశం ఈనెల 21వ తేదీన వస్తోందని, ప్రతి ఒక్కరూ క్యూఆర్ కోడ్ ద్వారా పేర్ల నమోదు చేసుకోవాలని కోరారు. తాను కూడా ధ్యానం చేసేందుకు పేరు నమోదు చేసుకున్నానని తెలిపారు. ధ్యానం చేయడం ద్వారా చెడు ఆలోచనలు పోతాయని, మంచి సమాజం ఏర్పడుతుందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ క్యూఆర్ కోడ్ ద్వారా పేర్లను నమోదు చేసుకుని ధ్యానం చేయాలని పిలుపునిచ్చారు. అందరూ బాగుండాలి. అందులో మనం ఉండాలని ఆలోచనతో ఈ కార్యక్రమం జరుగుతోందన్నారు. ఇంట్లో కూర్చునే ధ్యానం చేయవచ్చని, అందరూ మంచి సమాజానికి కృషి చేయాలని దేవసేనమ్మ వివరించారు. ఈ కార్యక్రమంలో మెడిటేషన్ ట్రైనర్ రాజేంద్రకుమార్, నరేష్, జాఫర్ అలీ, రజనీకాంత్, శశికళ, లక్ష్మి, హర్షిత తదితరులు పాల్గొన్నారు.

పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

- ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్

గూడూరు, డిసెంబర్ 18, ప్రభాతవార్త

ప్రభుత్వ హాస్పిటల్‌కు ఎక్కువగా పేదవారు వస్తుంటారని వైద్యులు వారికి సరైన వైద్య సేవలు అందించి వారికి మనోధైర్యం కల్పించాలని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే సునీల్ కుమార్ వెల్లడించారు. గూడూరు రెండో పట్టణ పరిధిలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను ఎమ్మెల్యే సునీల్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. రోగులకు అందిస్తున్న వైద్య సేవలు గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ ప్రతినెల ప్రభుత్వ హాస్పిటల్స్‌ను తనిఖీ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారని అర్బన్ హెల్త్ సెంటర్‌ను తనిఖీ చేశామని ఇక్కడ రోగులకు సక్రమంగా వైద్య సేవలు అందిస్తున్నారని సిబ్బందికి అభినందనలు తెలియజేస్తున్నామని తెలిపారు. హెల్త్ సెంటర్‌కు కొన్ని మౌలిక వసతులు కావాలని తెలియజేసారని కలెక్టర్‌తో మాట్లాడి వాటిని ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, హాస్పిటల్ చైర్మన్ రహీం, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు వరి విత్తనాలు పంపిణీ

వాకాడు, డిసెంబర్ 18, ప్రభాతవార్త

మండల కేంద్రమైన వాకాడులో ఒకటవ సచివాలయంలోని గురువారం ఏవో దీప ఆధ్వర్యంలో టిడిపి మండల కన్వీనర్ దువ్వూరు మధుసూదన్ రెడ్డి చేతుల మీదుగా రైతులకు వరి విత్తనాలు పంపిణీ చేశారు. మధు రెడ్డి మాట్లాడుతూ ఇటీవల కాలంలో కాలంలో ద్విత్వ తుఫాన్‌కు నష్టపోయిన రైతులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 80 రాయితీతో కేఎన్ఎం 16 38 రకం వరి విత్తనాలను అందించడం అభినందనీయమన్నారు. మండల వ్యవసాయ శాఖ అధికారిని దీప మాట్లాడుతూ రైతు సేవా కేంద్రాలలో వరి విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. మొదటి విడతగా మండలాలకు 670 క్వింటాళ్లు వరి విత్తనాలు వచ్చాయని సూచించారు. టిడిపి నాయకులు నందగోపాల్ రెడ్డి, నెల్లూరు సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ భార్గవ్, గ్రామ వ్యవసాయ సహాయకులు దినేష్, రైతులు పాల్గొన్నారు.

సీఎం చంద్రబాబుకు పురస్కారం రాష్ట్రానికి గర్వకారణం

కోట మండల తెదేపా అధ్యక్షులు భాస్కర్ రెడ్డి

కోట,డిసెంబర్ 18 ప్రభాతవార్త

సీఎం చంద్రబాబునాయుడుకి ఎకనమిక్ టైమ్స్ సంస్థ బిజినెస్ దిఫార్మర్ ఆఫ్ దియర్ పురస్కారాన్ని ప్రకటించడం సంతోషదాయకమని కోట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పలగాటి భాస్కర్ రెడ్డి అన్నారు. ఆమేరకు ఆయన గురువారం విలేకర్లతో మాట్లాడారు. చంద్రబాబు నాయకత్వ శైలీ ఎంతో స్ఫూర్తినిస్తుందన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం నవతరం, భవిష్యత్తు కోసం ఆయన అమలు చేస్తున్న పాలనా విధానాలు,పారిశ్రామికవృద్ధికి చేపడుతున్న సంస్కరణలు కచ్చితంగా సత్ఫలితాలనిస్తాయన్నారు. చంద్రబాబు నాయుడుకు దక్కిన ఈ అవార్డు రాష్ట్రమంతటికి గర్వ కారణంగా భావిస్తున్నామన్నారు.ఈ పురస్కారం ద్వారా రాష్ట్రానికి ఒక బ్రాండ్ ఇమేజ్ వస్తుందన్నారు.సీఎం చంద్రబాబు నాయుడుకి ఉత్తమ పురస్కారం రావడం పట్ల తెదేపా జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షెక్.జలీల్ ఆహ్మద్ మరో ఒక్క ప్రకటనలో హర్షం తెలిపారు.

భూసార పరీక్ష ఫలితాలపై రైతులకు అవగాహన

వాకాడు, డిసెంబర్ 18, ప్రభాతవార్త

భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా రైతులకు సహాయ వ్యవసాయ సంచాలకులు సౌభాగ్య లక్ష్మి రైతులకు అవగాహన కల్పించారు. గురువారం మండల పరిధిలోని నెల్లిపూడి, బాలిరెడ్డిపాలెం రైతు సేవా కేంద్రాలలో భూసార పరీక్ష ఫలితాలపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నెల్లిపూడి రైతు సేవా కేంద్రంలో జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు సౌభాగ్య లక్ష్మి మాట్లాడుతూ భూసార పరీక్ష, భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులు వాడకం ద్వారా రైతులకు సాగు ఖర్చు తగ్గడమే కాక ఆహార భద్రతను ఆరోగ్య భద్రతను కలిగిస్తాయని తెలియజేశారు. బాలిరెడ్డిపాలెం రైతు సేవా కేంద్రంలో వ్యవసాయ శాఖ అధికారి కే. శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులకు తప్పక భూసార పరీక్ష ఫలితాలు ఆధారంగానే పంటలకు ఎరువులను వాడుకోవాలని తెలియజేశారు, వాకాడు వ్యవసాయ శాఖ అధికారిణి దీప మాట్లాడుతూ భూసార పరీక్షలకు పంపిన వారందరూ రైతు సేవా కేంద్రాల నుండి తమ యొక్క భూసార పరీక్ష ఫలితాలు కార్డులను తప్పక తీసుకొని వాటి ఆధారంగానే ఎరువులు వాడకం, యాజమాన్య పద్ధతులను చేపట్టాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో రైతు సేవ కేంద్రం సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కుట్టు మిషన్ల ద్వారా మహిళలకు శిక్షణ

వెంకటగిరి, డిసెంబర్ 18, ప్రభాతవార్త

మహిళలకు టైలరింగ్లో 31 రోజులు పాటు శిక్షణ ఇస్తున్నట్లు ఎంపీడీవో గుణశేఖర్ రెడ్డి తెలిపారు. పదవ తరగతి చదివి 19 నుండి 50 సంవత్సరాలు వయస్సు ఉన్నవారు అర్హులు అని వివరించారు. అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.

హెల్మెట్ ధారణపై ఇంజినీరింగ్ విద్యార్థులకు కౌన్సెలింగ్

సూళ్లూరుపేట, డిసెంబర్ 18 ప్రభాతవార్త

హెల్మెట్ ధారణపై సీఐ మురళీకృష్ణ సూళ్లూరుపేటలోని గోకులకృష్ణ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులకు గురువారం కౌన్సెలింగ్ నిర్వహించారు. కళాశాలకు వెళ్లి అక్కడి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. హెల్మెట్ ఆవశ్యకత వివరించారు. చదువుకునే విద్యార్థులు హెల్మెట్ ధరించి అందరికీ మార్గదర్శకంగా నిలవాలన్నారు. దీంతో రోడ్డు ప్రమాదాల నివారణకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ బ్రహ్మనాయుడు పాల్గొన్నారు.

భూసార పరీక్షలు ఆధారంగా పంటలు సాగు చేయాలి

కోట, డిసెంబర్ 18 ప్రభాతవార్త

భూసార పరీక్షలు ఆధారంగా పంటలను సాగు చేయాలని జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు సౌభాగ్య లక్ష్మి అన్నారు. గురువారం కోట మండలం గూడలి గ్రామంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ భూసార పరీక్షల ఫలితాల ఆధారంగా ఎరువుల వాడకం ద్వారా రైతులకు సాగు ఖర్చు తగ్గించడమే కాకుండా ఆహార భద్రతను కల్పిస్తామని చెప్పారు. అనంతరం మండల వ్యవసాయాధికారి సుచేంద్రప్రసాద్ మాట్లాడుతూ భూసార పరీక్ష ఫలితాలు ఆధారంగా పంటలను ఎరువులు వాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

ఓజిలి, డిసెంబర్ 18 ప్రభాతవార్త

ఓజిలి మండలంలోని రాచపాలెం వద్ద జాతీయ రహదారిపై గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. సైదాపురం మండలం చాగణంరాజుపాలెం గ్రామానికి చెంచయ్య అనే వ్యక్తి మోటార్‌బైక్‌పై వెళుతుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొంది. చాగణంరాజుపాలెం నుంచి చిలమత్తూరు గ్రామానికి వెళుతుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన చెంచయ్యను చికిత్స నిమిత్తం గూడూరుకు తరలించారు.

అంబేడ్కర్ గురుకులానికి పుస్తకాలు వితరణ

కోట, డిసెంబర్ 18 ప్రభాతవార్త

కోటలోని అంబేడ్కర్ గురుకుల పాఠశాల గ్రంథాలయానికి ఎంవి రావు ఫౌండేషన్ సౌజన్యంతో ఛైర్మన్ ముప్పవరపు లీలామోహన్ పుస్తకాలు అందజేశారు. గురువారం ప్రిన్సిపాల్ ఎవిఎల్ ఆ పుస్తకాలను గ్రంథాలయానికి అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎవిఎల్ మాట్లాడుతూ ఎంవి రావు ఫౌండేషన్ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తోందన్నారు. లీలామోహన్‌కృష్ణ వితరణ చేసిన పుస్తకాలను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బొమ్మన్ శ్రీధర్ జయంతి వేడుకలు

తడ, డిసెంబర్ 18 ప్రభాతవార్త

రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ బొమ్మన్ శ్రీధర్ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు జన్మదినం సందర్భంగా మత్స్యకార నాయకులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు బొమ్మను శ్రీధర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.

నాయుడుపేటలో భవనం కూల్చివేత

నాయుడుపేట, డిసెంబర్ 18, ప్రభాతవార్త

నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని తుమ్మూరు సచివాలయం వర్ధవున్న ధాన్య టవర్స్ పక్కన అక్రమ కట్టడాన్ని గురువారం మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చివేశారు. అనేక సార్లు నోటీసులు ఇచ్చి అక్రమ నిర్మాణాలు చేపట్టవద్దని తెలిపిన చట్ట విరుద్ధంగా నిర్మించినందుకు ఈ కట్టడాన్ని తొలగించామని టౌన్ ప్లానింగ్ అధికారులు సుబ్రహ్మణ్యం. టిపిబిఓ ఆఫీసర్ షేక్ హుమయున్ భాష, తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ప్లానింగ్ అధికారిని సాయి రూప, సురేష్‌లు పాల్గొన్నారు. నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ షేక్ ప్రజరుల్లా ఆదేశాల మేరకు ఈ భవనాల కూల్చివేత చర్యలు గురువారం చేపట్టినట్టు టౌన్ ప్లానింగ్ అధికారులు తెలిపారు. కమిషనర్ మాట్లాడుతూ అనధికారికంగా భవనాలు నిర్మిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

మెడికల్ కాలేజీలను ప్రవేటీకరిస్తే క్షమించరు

- పిపిపి విధానంను ఉపసంహరించకుంటే ప్రజలే గుణపాఠం

- అపోలో మెడికల్ కళాశాల ఎదుట సిపిఐ ఆధ్వర్యంలో నిరసన

చిత్తూరుహెల్త్, డిసెంబర్ 18 ప్రభాతవార్త:

రాష్ట్రంలోని మెడికల్ కళాశాలలను పిపిపి విధానంలోకి తీసుకువచ్చి ప్రైవేటు వ్యక్తులకు అప్పగిస్తే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును ప్రజలు ఏ మాత్రం క్షమించరని జిల్లా సిపిఐ కార్యదర్శి నాగరాజు అన్నారు. రాష్ట్ర సిపిఐ సమితి పిలుపు మేరకు గురువారం చిత్తూరు అపోలో మెడికల్ కళాశాల ఎదుట సిపిఐ ఆధ్వర్యంలో జిల్లా సిపిఐ కార్యదర్శి ఎస్.నాగరాజు నాయకత్వంలో సిపిఐ శ్రేణులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి నాగరాజు మాట్లాడుతూ మంగళగిరి పాదయాత్రలో ప్రస్తుత మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే 107, 108 జిఒలను రద్దు చేసి తమ ప్రభుత్వమే మెడికల్ కళాశాలలను నిర్వహిస్తోందని హామీ ఇచ్చారన్నారు. ప్రజా ఆరోగ్య రంగంను పిపిపి పేరిట ప్రైవేటు పరం చేయడం వల్ల ప్రభుత్వ భూములు, ప్రభుత్వ ఆసుపత్రులు ప్రైవేటు వ్యక్తుల చేతికి వెళితే నిరుపేదలకు మెరుగైన వైద్యం అందనని విమర్శించారు. మెడికల్

కళాశాలలు పిపిపి విధానంలోకి తీసుకెళితే సుమారు 60 సంవత్సరాల పాటు ఆ మెడికల్ కళాశాలలు, ఆసుపత్రులు కార్పొరేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్ళిపోయే ప్రమాదం వుందన్నారు. ప్రైవేటీకరణ వల్ల ఎస్సీ, ఎస్టీ, బిసీ, మైనార్టీ విద్యార్థుల డాక్టర్ల సీటు కోసం కోట్లాది రూపాయలు చెల్లించి చదివే పరిస్థితుల్లో ప్రస్తుతం లేదన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పిపిపి విధానంతో కేవలం ధనవంతులే డాక్టర్లు అయ్యే అవకాశం వుంటుందన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ నాయకులు గోపినాథ్, మణి, దాసరి చంద్ర, విజయగౌరి, రమాదేవి, పెద్దరెడ్డి కవిత, జమీలాబి, కుమారి, కోమల, బాలాజీరావు, లతారెడ్డి, మునిరత్నం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

సిఎం..డిసిఎం చిత్రపటాలకు పట్టుగూళ్లతో అభిషేకం

రామకుప్పం,డిసెంబర్ 18 ప్రభాతవార్త

స్థానిక వెలుగు కార్యాలయంలో గురువారం పట్టుసాగు రైతులు, ప్రజాప్రతినిధులు సిఎం చంద్రబాబునాయుడు,డిసిఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పట్టుగూళ్లతో అభిషేకం నిర్వహించారు.ప్రభుత్వ విప్‌డా॥ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం,పికెఎం ఉడా ఛైర్మన్ డా॥ బిఆర్ సురేష్‌బాబు, ఎఎంసి ఛైర్మన్ జిఎం రాజు మాట్లాడుతూ రాయలసీమలో అత్యధికంగా పట్టుగూళ్లు సాగు చేసే కుప్పం రైతులను ఆదుకునేందుకు గత ప్రభుత్వ పాలనలో బకాయిలు ఉన్న 1.74కోట్ల నిధులను సిఎం చంద్రబాబునాయుడు విడుదల చేశారన్నారు.హంద్రీ-నీవా జలాలతో కుప్పంను సస్యశ్యామల ం చేస్తున్నారన్నారు. తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించే ప ంటలపై రైతులు మక్కువ చూపాలన్నారు. పట్టుసాగు చేపట్టే రైతులకు అందిస్తున్న రాయితీలను వివరించారు. కార్యక్రమంలో టిటిడి డైరెక్టర్ వైద్యం శాంతారాం, నేతలు వెంకటరమణ, ఆనందరెడ్డి, కామరాజునాయక్,గుర్రప్ప, వెంకటరామగౌడు, రఫీ, విశ్వనాథ్, చిన్నికృష్ణ,చలపతి, రఘు, మనేంద్రనాయక్, జయశంకర్,విజయ్‌రెడ్డి, శంకరాచలం, అలి ్లశీన, భాస్కర్,మంజునాథ్,సురేష్ పాల్గొన్నారు.

నారాయణపురం అటవీ ప్రాంతంలో మూడు ఏనుగులు

కుప్పం, డిసెంబర్ 18 ప్రభాతవార్త

తమిళనాడు రాష్ట్రం నుంచి వచ్చిన మూడు ఏనుగుల గుంపు బుధవారం రాత్రి రామకుప్పం మండలం బళ్ల అటవీ ప్రాంతం వైపు వెళ్లగా గురువారం రాత్రి నాటికి నారాయణపురం అటవీ ప్రాంతంలో చేరినట్లు ఎఫ్ఆర్వో జయశంకర్ తెలిపారు. మరో పక్క పైపాళ్యం నుంచి తమిళనాడు అటవీ ప్రాంతంలోకి తరిమేసిన ఐదు ఏనుగుల గుంపు ప్రస్తుతానికి తమిళనాడు అటవీ ప్రాంతంలోనే మకాం పెట్టాయని తెలిపారు.

సాయిసుధ ఆస్పత్రిలో ఉచిత బిఎండి పరీక్షలు

తిరుపతి మెడికల్,డిసెంబర్ 18ప్రభాతవార్త:

తిరుపతి రెడ్డిరెడ్డికాలనీలోని సాయిసుధా సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రిలో గురువారం ఉచిత బిఎండి వైద్యపరీక్షలు నిర్వహించారు. ఆస్పత్రి అధినేత,ఆర్థోనిపుణుడు డాక్టర్ బి.సుకుమార్ నేతృత్వంలో డాక్టర్ సుబ్బా నాయుడు, డాక్టర్ వినయ్‌కుమార్‌లు ఉదయం నుండి మధ్యాహ్నం వరకు పాల్గొన్న రోగులకు ఎముకలు, కీళ్ళు నరముల బలోపేతంపై సూచనలుచేశారు. పలువురినిపరీక్షించి ఎముకల సాంద్రతను తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హిమబిందు, డాక్టర్ సునీత, సుజాత, మహేశ్, శీను, హేమంత్, గౌతమ్, ప్రవీణ్, నరేంద్ర,సంధ్య, శ్రీలత, శ్రీనాథ్ పాల్గొన్నారు.

మొన్న కళకళ... నేడు వెలవెల...

చీకట్లో భారతరత్న వాజ్ పాయ్ విగ్రహం

రేణిగుంట డిసెంబర్ 18 ప్రభాతవార్త...

రేణిగుంట మండలం మర్రిగుంట జాతీయ రహదారుల కూడలి వద్ద ఆదివారం భారతరత్న మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ విగ్రహావిష్కరణ అంగరంగ వైభవంగా నిర్వహించడంతో మొన్న దేదీప్యమానంగా విద్యుత్ బల్బుల కాంతులతో కళకళలాడిన వాజ్ పాయ్ కాంస్య విగ్రహం గురువారం చిమ్మ చీకట్లలో వెలవెల పోతోంది. విగ్రహ ఆవిష్కరణ ముచ్చట మూడు రోజుల్లోనే ఆవిరైపోయిందని భారతరత్న వాజ్ పాయ్ అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో రాష్ట్రస్థాయి బిజెపి నేతలు, జిల్లాస్థాయి నాయకులు పుష్కలంగా ఉన్నారు. రేణిగుంట మండలంలోని జిల్లాస్థాయి బిజెపి నాయకులు, మండల పట్టణ స్థాయి నాయకులు ఫోటోలకు ఫోజులు ఇవ్వడానికి లెక్కకు మించి ఉన్నారు. రోడ్లన్నీ ఎల్ఇడి బల్బులతో వెలిగిపోతుంటే పాపం భారతరత్నం వాజ్ పాయ్ చీకట్లో మగ్గుతున్నారు. ఇప్పటికైనా బిజెపి నాయకులు కలగజేసుకొని అధికారులతో చర్చించి కనీసం ఒక ఎల్ఈడి డోమ్ లైట్ ఏర్పాటు చేయాలని బిజెపి అభిమానులు అభిప్రాయపడుతున్నారు.

అక్రిడిటేషన్ ఏపి రాష్ట్ర కమిటిలో ఏపిఎంఎఫ్

తిరుపతి హెల్త్, డిసెంబర్ 18, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ అక్రిడిటేషన్ కమిటిలో ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ (ఏపిఎంఎఫ